RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 02, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 02 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-







## చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు..
## చరిత్రలో తొలిసారిగా నాసా కీలక నిర్ణయం


2లో

(నాసా) మరో చారిత్రక మార్పుకు శ్రీకారం

మానవసహిత యాత్ర 50 ఏళ్లకు పైగా విరామం తర్వాత చంద్రుడి సమీపంలోకి వెళ్తోంది

## ఇంధనం, గ్యాస్ మాత్రమే కాదు.. ఇరాన్ యుద్ధంతో మీ ఇంటర్నెట్‌కు కూడా ముప్పే.. ఎలాగంటే?




ప్రపంచాన్ని నడిపిస్తున్న డిజిటల్ వ్యవస్థపైనా ఈ యుద్ధ ప్రభావం పడేలా ఉందనే ఆందోళనలు

ముఖ్యంగా సముద్ర గర్భంలోని ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లకు ముప్పు వాటిల్లితే, ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు స్తంభించిపోయే ప్రమాదం ఉంది

## భారత నౌకలకు డోకా లేదు..
## హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

"భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు"


2లో

భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటన

## ఆ అధికారుల నిర్బంధం తెలియదు..
# పాలన నా చేతుల్లో లేదు

: మమతా బెనర్జీ

అధికారుల నిర్బంధం తనకు తెలియదని, ప్రస్తుతం పాలన తన చేతుల్లో లేదని స్పష్టం

ఈ నెలలో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి

అధికారులను నిర్బంధించడం ఆ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతోంది



ఢిల్లీ: మాల్దా జిల్లాలో 'సర్' విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలియదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. ఈ నెలలో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారులను నిర్బంధించడం ఆ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతోంది. మిగతా..2లో




# తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు..

- ★ రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- ★ చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు
- ★ 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధం
- ★ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు
- ★ బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు
- ★ వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు

హైదరాబాద్: తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న లక్షలాది మందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి మిగతా..2లో



## సమీకృత భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తాం

ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది

హైదరాబాద్: రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.


2లో

## రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి, పలికించింది రేవంత్ రెడ్డి: హరీశ్ రావు ట్వీట్

- తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి
- నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారు
- రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు
- రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారు

# అనిశ్చితికి తెరపడింది..

## అమరావతి ఏకైక రాజధానిగా నిలిచింది: డిప్యూటీ సీఎం పవన్

- ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని, ప్రజల ఆత్మగౌరవ పునరుద్ధరణ
- ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం
- పార్లమెంట్ సాక్షిగా అమరావతి ఒక అజేయ శక్తిగా అవతరించింది

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టకేలకు న్యాయం జరిగింది



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే కీలక బిల్లు రాజ్యసభలోనూ ఆమోదం పొందింది. లోక్‌సభలో ఇప్పటికే ఆమోదం పొందిన ఈ బిల్లు, పెద్దల సభలోనూ నెగ్గడంతో మిగతా..2లో

# కాళేశ్వరంపై రాజ్యసభలో కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం

ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణం

"కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు.

తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి



దిల్లీ: కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మిగతా..2లో



## ఇరాన్ యుద్ధం నేపథ్యంలో 'పొరుగుదేశం' దుస్సాహసానికి పాల్పడితే

రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయి

ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని భారత్‌పై అనాలోచిత ఆలోచన చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుంది

పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్షంగా హెచ్చరించారు


పొరుగుదేశం ఉగ్రవాద చర్యలకు గతంలో ధీటుగా బదులిచ్చాం

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో, పొరుగు దేశం ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర చర్యలు ఉంటాయని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని భారత్‌పై అనాలోచిత ఆలోచన చేస్తే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని అన్నారు. మిగతా..2లో

# అమరావతికి చట్టబద్ధత.. రాజధానిలో సంబరాలు..

## అమరావతిని స్మశానం అన్న వాళ్లు అడ్రస్ లేకుండా పోయారు: చంద్రబాబు

- ఉద్దండరాయుని పాలెంలో రైతుల సభకు సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు
- ఇది ప్రజా విజయం, రైతుల త్యాగం శాశ్వతం
- శంకుస్థాపన ప్రదేశంలో చంద్రబాబు దంపతుల ప్రత్యేక పూజలు.. సాష్టాంగ ప్రణామం
- 2015లో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడైతే రాజధానికి శంకుస్థాపన చేశారో, అదే ఉద్దండరాయుని పాలెంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగాల మధ్య సాగింది



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించడంతో రాజధాని ప్రాంత గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని రైతులు, మహిళలు నిర్వహించిన వేడుకల్లో మిగతా..2లో




## ఇక అమరావతికి తిరుగులేదు.. రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

- ఈ చారిత్రక విజయం వారికే అంకితం
- ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టం
- ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుంది
- "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది

అమరావతి: రాజ్యసభలో అమరావతి బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక చారిత్రక, నిర్వచనాత్మక ఘట్టమని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. అమరావతికి తిరుగులేదని, అది ఆంధ్రప్రదేశ్ హృదయమని, భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని మిగతా..2లో

## అమెరికా లొంగిపోయేవరకు యుద్ధం కొనసాగుతుంది
## ట్రంప్ వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన ఇరాన్

ఢిల్లీ: అమెరికా తమకు లొంగిపోయేవరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇరాన్ హెచ్చరించింది. ఇరాన్ నౌకాదళం, వాయుసేన తీవ్రంగా బలహీనపడ్డాయని, వారి నాయకత్వాన్ని తీవ్రస్థాయిలో దెబ్బతీశామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ధీటుగా స్పందించింది. ట్రంప్ చెప్పినట్లుగా తమ సైనిక సామర్థ్యాలు దెబ్బతినలేదని పేర్కొంది. అమెరికా అవమానానికి గురై, పశ్చాత్తాపపడి, లొంగిపోయే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ మిలిటరీ కమాండ్ ప్రధాన కేంద్రం అధికార ప్రతినిధి ప్రకటన చేయగా, ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. తమ దేశ సైనిక బలం, విస్తృతమైన వ్యూహాత్మక సామర్థ్యాల గురించి అమెరికా నిఘా వర్గాలకు పూర్తి సమాచారం లేదని పేర్కొంది. వ్యూహాత్మక క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే డ్రోన్లు, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలు, ప్రత్యేక ఆయుధాల ఉత్పత్తి కేంద్రాలతో పాటు సైనిక మౌలిక సదుపాయాలు ధ్వంసం చేశామని ట్రంప్ చేసిన వాదనలను ఇరాన్ ఖండించింది. అమెరికా రాతి యుగం నాటి నేరాలను ఆధునిక యుగానికి తీసుకువస్తోందని ఆరోపించింది. చిన్నారుల హత్యలు, మానవత్వానికి మచ్చతెచ్చే నేరాలకు పాల్పడుతోందని ఆరోపించింది.

## హర్మూజ్ మార్గం పునరుద్ధరణే లక్ష్యం..
## 35 దేశాలతో భేటీకి భారత్ హాజరు

ఢిల్లీ: ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ మూసివేసిన హర్మూజ్ జలసంధి సంక్షోభం అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ మార్గాన్ని తిరిగి తెరిపించేందుకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) నడుం బిగించింది. ఇందులో భాగంగా 35 దేశాలతో నిర్వహిస్తున్న అత్యవసర సమావేశానికి భారత్‌ను కూడా ఆహ్వానించింది. వర్చువల్‌గా జరిగే ఈ భేటీలో భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ పాల్గొంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ధ్రువీకరించారు. భారత ఇంధన భద్రతకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకం. దేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 40శాతం, ద్రవీకృత సహజ వాయువు లో 50శాతం, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ లో 80శాతానిపైగా ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఈ నేపథ్యంలో భారత నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఇరాన్‌తో పాటు ఇతర సంబంధిత దేశాలతో చర్చిస్తున్నామని జైస్వాల్ తెలిపారు. ఈ చర్చల ఫలితంగానే గత కొన్ని రోజుల్లో ఆరు భారత నౌకలు సురక్షితంగా జలసంధిని దాటగలిగాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా స్పందించారు. గతంలో జలసంధిని తెరిపించడం తన ప్రాధాన్యత అని చెప్పిన ఆయన, తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ప్లేటు ఫిరాయించారు. "మీ చమురు మీరే తెచ్చుకోండి. మీ కోసం మీరు పోరాడటం నేర్చుకోండి. అమెరికా ఇకపై మీకు సహాయం చేయదు" అంటూ యూకే వంటి మిత్రదేశాలకు ఆయన సూచించారు. ఇరాన్‌ను ఇప్పటికే దెబ్బతీశామని, కష్టమైన భాగం పూర్తయిందని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు యూకే ప్రధాని కీర్ స్టార్మర్ మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గలేదు. ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, యూఏఈ సహా 35 దేశాలు సముద్ర భద్రత పునరుద్ధరణకు కలిసి పనిచేయడానికి అంగీకరించాయని ప్రకటించారు. నౌకాయాన స్వేచ్ఛను పునరుద్ధరించడం, చిక్కుకుపోయిన నౌకలు, సిబ్బంది భద్రతను పటిష్టం చేయడం, కీలక సరుకుల రవాణాను తిరిగి ప్రారంభించడం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. యూకే విదేశాంగ కార్యదర్శి వైవెట్ కూపర్ అధ్యక్షతన జరిగే ఈ భేటీ అనంతరం, తదుపరి కార్యాచరణపై అధికారులు చర్చిస్తారని సమాచారం.


## భారత నౌకలకు డోకా లేదు..
## హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

ఢిల్లీ: ఇజ్రాయెల్, అమెరికాతో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలకమైన హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు విధించిన ఇరాన్.. భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. "భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు" అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది. ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హర్మూజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపోకలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహపూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమతిస్తున్నట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దిగ్బంధనం వల్ల భారత్ సహా పలు దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో దీఔ 5=, దీఔ జూవీ అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94,000 టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే, భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా, విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నౌకలు జలసంధిలో నిలిచిపోయినట్లు సమాచారం.

## చంద్రుడి వద్దకు ఐఫోన్లతో వ్యోమగాములు..
## చరిత్రలో తొలిసారిగా నాసా కీలక నిర్ణయం

ఢిల్లీ: అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) మరో చారిత్రక మార్పుకు శ్రీకారం చుట్టింది. చరిత్రలో తొలిసారిగా, లోతైన అంతరిక్షంలోకి (డీప్ స్పేస్) వెళ్తున్న తమ వ్యోమగాములకు వ్యక్తిగత ఐఫోన్లు తీసుకువెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం నింగిలోకి దూసుకెళ్లిన ఆర్టెమిస్-2 మిషన్‌లో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ మిషన్ ద్వారా మానవసహిత యాత్ర 50 ఏళ్లకు పైగా విరామం తర్వాత చంద్రుడి సమీపంలోకి వెళ్తోంది. రీడ్ వైస్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్‌లతో కూడిన నలుగురు వ్యోమగాముల బృందం, ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో 10 రోజుల పాటు చంద్రుడి చుట్టూ ప్రయాణించి తిరిగి రానుంది. ఈ ప్రయాణంలో తమ వ్యక్తిగత క్షణాలను, అద్భుతమైన దృశ్యాలను బంధించేందుకు వీరికి ఐఫోన్లను ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించారు. వ్యోమగాములు వినియోగించే పరికరాలను ఆధునికీకరించే ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాసా అడ్మినిస్ట్రేటర్ జారెడ్ ఐజాక్‌మన్ ఈ ఏడాది ఆరంభంలో ప్రకటించారు. "మా వ్యోమగాములు తమ కుటుంబం కోసం ప్రత్యేక క్షణాలను బంధించుకోవడానికి, ప్రపంచంతో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు, వీడియోలను పంచుకోవడానికి అవసరమైన సాధనాలను అందిస్తున్నాం" అని ఆయన గతంలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. అయితే, అంతరిక్ష నౌకలోని వ్యవస్థలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు, డీప్ స్పేస్ ప్రయాణంలో ఈ ఫోన్లను పూర్తిగా 'ఏరోప్లేన్ మోడ్'లోనే ఉంచుతారు. అంటే ఇవి కేవలం హై-ఎండ్ కెమెరాలుగా మాత్రమే పనిచేస్తాయి. ప్రయాణ సమయంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) మీదుగా వెళ్తున్నప్పుడు, అక్కడి వై-ఫైకి కనెక్ట్ అయి ఫొటోలు, ఈ-మెయిల్స్ పంపే అవకాశం ఉంటుంది. కానీ, వాయిస్ కాల్స్ చేసుకోవడం మాత్రం సాధ్యం కాదు. ఈ యాత్రలో వ్యోమగాములు చంద్రుడి ఉపరితలానికి సంబంధించిన లైవ్ చిత్రాలను తీయడంతో పాటు ఇంతకుముందు మానవ కంటికి కనిపించని కొన్ని ప్రదేశాలను గమనించనున్నారు. అలాగే, లోతైన అంతరిక్షం నుంచి పాక్షిక సూర్యగ్రహణాన్ని కూడా వీక్షించనున్నారు.

## ఇంధనం, గ్యాస్ మాత్రమే కాదు.. ఇరాన్ యుద్ధంతో
## మీ ఇంటర్నెట్‌కు కూడా ముప్పే.. ఎలాగంటే?




ఢిల్లీ: పశ్చిమాసియాలో ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ కూటమి మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం కేవలం పెట్రోల్, గ్యాస్ ధరలకే పరిమితం కావడం లేదు. ప్రపంచాన్ని నడిపిస్తున్న డిజిటల్ వ్యవస్థపైనా ఈ యుద్ధ ప్రభావం పడేలా ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా సముద్ర గర్భంలోని ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లకు ముప్పు వాటిల్లితే, ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు స్తంభించిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో 95 శాతం సముద్ర గర్భంలోని 'కేబుల్స్' ద్వారానే నడుస్తుంది. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా ఖండాలను కలిపే కీలకమైన కేబుల్స్ ఎర్ర సముద్రం, పర్షియన్ గల్ఫ్ గుండానే వెళు తున్నాయి. భారత్ ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో దాదాపు 60 శాతం ముంబై నుంచి యూరప్‌కు ఈ మార్గం గుండానే వెళుతుంది. ఒకవేళ యుద్ధం కారణంగా ఈ కేబుల్స్ దెబ్బతింటే భారత్‌లో ఇంటర్నెట్ వేగం దారుణంగా పడిపోవడమే కాకుండా, సేవలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ కేబుళ్లు దెబ్బతింటే డేటా ట్రాఫిక్ ఇతర మార్గాలకు మళ్లడంతో ఇంటర్నెట్ వేగం గణనీయంగా తగ్గుతుంది. యూపీఐ, నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ చెల్లింపులు విఫలమయ్యే అవకాశాలున్నాయి. అమెజాన్, గూగుల్ వంటి దిగ్గజ సంస్థల క్లౌడ్, ఏఐ సేవలు కూడా మందగిస్తాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్త క్లయింట్లతో పనిచేసే భారత ఐటీ పరిశ్రమకు బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఇరాన్ మద్దతున్న యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు ఇప్పటికే ఎర్ర సముద్రంలోని కేబుళ్లను ధ్వంసం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. గతంలో నౌకల లంగర్లు తగిలి కొన్ని కేబుల్స్ దెబ్బతిన్నప్పటికీ, ఇప్పుడు యుద్ధం తీవ్రమైతే వీటిని ఉద్దేశపూర్వకంగానే లక్ష్యం చేసుకుంటారని రక్షణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత టెలికాం శాఖ అప్రమత్తమైంది. ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేసుకోవాలని రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ వంటి టెలికాం సంస్థలను ఆదేశించింది.

## తెలంగాణలో 2 లక్షల కొత్త పెన్షన్లు..

మొదటి పేజి తరువాయి

చేయూత పథకం కింద కొత్తగా మరో 2 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2026-27 వార్షిక బడ్జెట్‌లో రూ.233 కోట్లను కేటాయించడంతో, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. అయితే, ఇప్పటికే పేరుకుపోయిన లక్షలాది దరఖాస్తుల నుంచి అర్హులను గుర్తించడం అధికారులకు పెను సవాల్‌గా మారనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వివిధ కేటగిరీలలో 42.23 లక్షల మంది నెలనెలా చేయూత పెన్షన్లు పొందుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు, హెచ్ఐవీ, బోదకాలు బాధితులకు నెలకు రూ.2,016 చొప్పున ప్రభుత్వం అందిస్తోంది. దివ్యాంగులకు మాత్రం పెన్షన్‌ను రూ.4,016గా ఇస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి మరో 2 లక్షల మంది కొత్తగా చేరనున్నారు. గత మూడేళ్లుగా బోదకాలు, డయాలసిస్ బాధితులకు తప్ప కొత్తగా ఎలాంటి పెన్షన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 లక్షలకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి చేరి పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల బడ్జెట్‌లో కొత్త పెన్షన్ల ప్రకటన వెలువడిన తర్వాత, ఫిబ్రవరి 20 నుంచి ప్రజావాణి వంటి కార్యక్రమాల ద్వారా దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం ఆమోదించినవి 2 లక్షల పెన్షన్లు కాగా, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల సంఖ్య 12 లక్షలు దాటింది. వీటిలో వృద్ధాప్య పింఛన్ కోసం 4 లక్షలు, వితంతు, ఒంటరి మహిళల కోటాలో 3.5 లక్షలు, గీత, చేనేత కార్మికుల విభాగంలో 3 లక్షలు, దివ్యాంగుల పింఛన్‌కు 72 వేల దరఖాస్తులు ఉన్నాయి. ఈ భారీ సంఖ్య నుంచి కేవలం 2 లక్షల మంది అత్యంత అర్హులను ఎంపిక చేసేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు త్వరలోనే పటిష్టమైన వడపోత కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారింది.

## ఇక అమరావతికి తిరుగులేదు..
## రాష్ట్రానికి కొత్త శకం మొదలైంది

మొదటి పేజి తరువాయి

భవిష్యత్తులో దేశానికే గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు, 2026 పార్లమెంట్ ఉభయ సభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం ద్వారా ప్రజల సమష్టి ఆకాంక్షలకు జాతీయ స్థాయిలో బలమైన గొంతుక లభించిందని చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ అనేక సవాళ్లు, అనిశ్చితులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో అమరావతి రైతులు చేసిన అసమానమైన త్యాగం, చూపిన విశ్వాసం, కనబరిచిన ధైర్యమే ఈ కలను సజీవంగా నిలిపాయి. ఈ చారిత్రక విజయం వారికే అంకితం," అని ఆయన అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న స్థిరత్వం లభించిందని, ప్రతి పౌరుడికి సాధికారత, ఆత్మవిశ్వాసం, ప్రగతితో కూడిన కొత్త శకానికి నాంది పలికిందని తెలిపారు. "అమరావతి రాజధాని హోదా ఇప్పుడు ఎలాంటి సందేహాలకు, చర్చలకు, మార్పులకు తావులేకుండా పటిష్టంగా స్థిరపడింది" అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆకాంక్షలకు అండగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి చంద్రబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2015 అక్టోబర్ 22న అమరావతికి శంకుస్థాపన చేసిన నాటి నుంచి, 2025 మే 2న దాని పురోగతికి పునరుజ్జీవం పోసే వరకు ప్రతి కీలక దశలోనూ ప్రధాని మోదీ అమరావతికి అండగా నిలిచారని కొనియాడారు. ఈ బిల్లు ముందుకు సాగడంలో కీలక పాత్ర పోషించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. విభేదాలను పక్కనపెట్టి అమరావతిని ఏకైక 'ప్రజా రాజధాని'గా పునరుద్ఘాటించిన అన్ని పార్టీలు, పార్లమెంట్ సభ్యులకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభలో ఈ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించినట్లు సభాధ్యక్షులు సి.పి. రాధాకృష్ణన్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్డీయే సభ్యులు హర్షధ్వానాలు చేశారు. దీంతో అమరావతి ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా చట్టబద్ధమైన గుర్తింపు పొందింది.

## ఇరాన్ యుద్ధం నేపథ్యంలో
## 'పొరుగుదేశం' దుస్సాహసానికి పాల్పడితే

మొదటి పేజి తరువాయి

కేరళలోని తిరువనంతపురంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించకుండా పరోక్షంగా హెచ్చరించారు. పొరుగుదేశం ఉగ్రవాద చర్యలకు గతంలో ధీటుగా బదులిచ్చామని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడితే ఊహించనిరీతిలో భారత్ స్పందిస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని కూడా ఆసక్తికర వ్యాఖ్య చేశారు. యూరి దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్స్, పుల్వామా తర్వాత వైమానిక దాడులు, పహల్గామ్ దాడుల అనంతరం ఆపరేషన్ సిందూర్.. ఇలా ఉగ్రవాద చర్యలపై భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా స్పందించిందని తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ నెలలో పహల్గామ్ ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## అనిశ్చితికి తెరపడింది..

మొదటి పేజి తరువాయి

అమరావతికి రాజధానిగా తిరుగులేని చట్టపరమైన హోదా లభించింది. ఈ చారిత్రక పరిణామం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని, ప్రజల ఆత్మగౌరవ పునరుద్ధరణ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. "త్యాగాల పునాదుల నుంచి, ఆశలు మోసుకొచ్చిన కన్నీటి నుంచి, అనిశ్చితిని భరించిన నిశ్శబ్దం నుంచి అమరావతి నేడు కోట్లాది ప్రజల ఆశలను మోస్తూ గౌరవంగా నిలబడింది" అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. గత కొన్నేళ్లుగా రాజధాని ఉనికిపై సాగిన కుట్రలు, అపోహలు, న్యాయపరమైన చిక్కులను అధిగమించి, పార్లమెంట్ సాక్షిగా అమరావతి ఒక అజేయ శక్తిగా అవతరించిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎట్టకేలకు న్యాయం జరిగిందని, ఈ విజయం ఎన్డీఏ ప్రభుత్వంపై చెక్కుచెదరని విశ్వాసం ఉంచిన ప్రతి పౌరుడిదని తెలిపారు. అమరావతి ఆత్మ రైతుల త్యాగంలోనే ఉందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. "33,000 ఎకరాలకు పైగా భూములను రైతులు బలవంతంగా ఇవ్వలేదు. భవిష్యత్‌పై, ఒక దార్శనికతపై నమ్మకంతో ఇచ్చారు. ఈ రోజు వారి నమ్మకాన్ని గౌరవించగలిగాం" అని పేర్కొన్నారు. ఈ చారిత్రక ఘట్టంలో రాష్ట్రానికి గుర్తింపు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఆయన నివాళులు అర్పించారు. గత కొన్నేళ్లుగా అమరావతిని అనిశ్చితిలోకి నెట్టారని, విధానాలు మార్చి రైతులను మోసం చేశారని, ప్రజల ఆకాంక్షలను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఆ అనిశ్చితికి తెరపడిందన్నారు. ఇది కేవలం రాజధాని పునరుద్ధరణ మాత్రమే కాదని, ప్రజల ఆత్మగౌరవ పునరుద్ధరణ అని పేర్కొన్నారు. స్పష్టమైన దార్శనికతతో అమరావతి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ప్రతి కీలక సమయంలో రాష్ట్రానికి అండగా నిలిచిన ప్రధాని నరేంద్ర మోదీకి, ఎన్డీఏ ప్రభుత్వానికి, బిల్లుకు మద్దతిచ్చిన అన్ని రాజకీయ పార్టీలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై అమరావతి స్థిరత్వం, ప్రగతికి చిహ్నంగా, తరతరాలకు వారధిగా నిలిచే ప్రజల రాజధాని అవుతుందని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

## కాళేశ్వరంపై రాజ్యసభలో
## కిషన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డిల వాగ్వాదం

మొదటి పేజి తరువాయి



మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు. "కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి: సురేశ్‌రెడ్డి

కేసీఆర్ చేసిన పోరాటం వల్లే తెలంగాణ సాకారమైందని సురేశ్‌రెడ్డి అన్నారు. " ప్రాంతాలుగా వేరవుదాం.. అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు చర్చ జరగలేదు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేక సార్లు అన్నారు. ఏపీ విభజన బిల్లును పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు. కేంద్రం సహకరించకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందుతోంది. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలి.

## రాజ్యసభలో పలికింది కిషన్ రెడ్డి,
## పలికించింది రేవంత్ రెడ్డి: హరీశ్ రావు ట్వీట్

హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యసభలో ఆయన పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయటపెట్టుకున్నారని విమర్శించారు. సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయిన వ్యక్తి కిషన్ రెడ్డి అని ఆరోపించారు. నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు, తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం కూడా అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బిజెపి ప్రభుత్వమే అన్నారు. ఈ పాపంలో కిషన్ రెడ్డి పాత్ర కూడా ఉందని అన్నారు. ఉద్యమం సమయంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి, మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మరిచిపోయారా అని కిషన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి ఈరోజు తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని ధ్వజమెత్తారు. ఇది వారి కుట్రకు నిదర్శనమని విమర్శించారు.

రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే కిషన్ రెడ్డి ప్రస్తావించారు

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే ఈరోజు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజెపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని ఆరోపించారు. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా? అని నిలదీశారు. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా? ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధమో కిషన్ రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పంట పొలాల్లో పారుతున్న కాలేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా? అని సవాల్ చేశారు. మీరు క్యాబినెట్ మంత్రిగా ఉండి, ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా? అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనమని దుయ్యబట్టారు. మీ బిజేపీ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ రహదార్లు, ప్రాజెక్టులకు మీ సొంత పైసలు ఖర్చు పెడుతున్నారా? అని ప్రశ్నించారు. ఆ పైసలు దుబాయ్‌లో ముద్రిస్తున్నారా? లేక మీ జేబుల్లో నుండి ఖర్చు చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం వల్ల ఉపయోగంలేదని కిషన్ రెడ్డి గొంతు చించుకున్నారని ఆరోపించారు. కానీ గతంలో బీజేపీ ప్రభుత్వ పెద్దలు నితిన్ గడ్కరీ నుంచి సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ వరకు కాళేశ్వరంపై కురిపించిన ప్రశంసలు అబద్ధమా లేక అవివేకమా అని ప్రశ్నించారు. నిన్నగాక మొన్న పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా' రిపోర్ట్ ప్రకారం, "2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం ఉంది. 2023 నాటికి ఏకంగా 2.2 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికి ప్రధాన కారణం కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ పథకాలే" అని కుండబద్దలు కొట్టిందని అన్నారు. ఇది కిషన్ రెడ్డి కళ్లకు కనబడటం లేదా అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి చెప్పింది మాత్రమే ఆయన చెవుల్లోకి వెళు తున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. పూటకో తీరు మాట్లాడటం రాజనీతి కాదని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని, తెలంగాణకు నిధులు కేటాయించాలని మా ఎంపీ సురేశ్ రెడ్డి ఎంతో హుందాగా బాధ్యతగా మాట్లాడితే, మీరు దాన్ని సమర్థించకపోగా బాధ్యత మరిచి వ్యర్థ రాజకీయ ప్రేలాపనలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు సభలో పలికింది కిషన్ రెడ్డే కానీ పలికించింది మాత్రం రేవంత్ రెడ్డేనని వ్యాఖ్యానించారు. 8 మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి తెలంగాణ వాదాన్ని వినిపించకపోవడం సిగ్గుచేటు హరీశ్ రావు అన్నారు.

## మరావతికి చట్టబద్ధత.. రాజధానిలో సంబరాలు..
## ఉద్దండరాయుని పాలెంలో రైతుల సభకు
## సతీసమేతంగా హాజరైన సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించడంతో రాజధాని ప్రాంత గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ఈ చారిత్రక విజయాన్ని పురస్కరించుకుని రైతులు, మహిళలు నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా పాల్గొన్నారు. 2015లో ప్రధాని నరేంద్ర మోదీ ఎక్కడైతే రాజధానికి శంకుస్థాపన చేశారో, అదే ఉద్దండరాయుని పాలెంలో జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగాల మధ్య సాగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులకు రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పొంగూరు నారాయణ, అచ్చెన్నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇది దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని, ప్రజాస్వామ్య గొప్పదనాన్ని, ప్రజా సంకల్పాన్ని చాటి చెప్పిందని అభివర్ణించారు. "అమరావతి చరిత్ర శాశ్వతం, అందులో రైతులు చేసిన త్యాగం శాశ్వతం. అనేక కుట్రలను ఎదుర్కొని ప్రజా రాజధానిని సాధించుకున్నాం. ఇది ప్రజల విజయం" అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ బిల్లుకు సహకరించిన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒక్క వైసీపీ మినహా అందరూ అమరావతికి అండగా నిలిచారని గుర్తుచేశారు.

అమరావతిని స్మశానం అన్న వాళ్లు అడ్రస్ లేకుండా పోయారు: చంద్రబాబు

గత ప్రభుత్వ తీరుపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అమరావతిని స్మశానం అన్నారు, కానీ ఇవాళ పార్లమెంటులో దానికి తిరుగులేని శాసనం చేశాం. రాజధానితో మూడు ముక్కలాట ఆడిన వాళ్లు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారు" అని విమర్శించారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలు ఇస్తే, ప్రజా వేదికను కూల్చి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇంత జరిగినా వైసీపీకి బుద్ధి రాలేదని, పార్లమెంటులో బిల్లుపై చర్చ జరుగుతుంటే వారి ఎంపీలు వాకౌట్ చేశారని, ప్రజలు ఆ పార్టీని బ్లాక్ అవుట్ చేయాలని పిలుపునిచ్చారు. వారి 'మావిగన్' అనే కొత్త ప్రతిపాదన అర్థం కాలేదని, వైసీపీవన్నీ బుద్ధిలేని వ్యాఖ్యలని, దుర్మార్గపు ఆలోచనలని దుయ్యబట్టారు.

ఇది ప్రజా విజయం, రైతుల త్యాగం శాశ్వతం

రాజధాని కోసం రైతులు, మహిళలు 1631 రోజుల పాటు చేసిన వీరోచిత పోరాటాన్ని చంద్రబాబు స్మరించుకున్నారు. నాడు ఉద్యమ శిబిరాలకు తాను సతీసమేతంగా వచ్చానని, రైతుల కష్టాలు చూసి తన భార్య భువనేశ్వరి చలించిపోయి తన చేతి గాజులను విరాళంగా ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. పవన్ కళ్యాణ్ ముళ్ల కంచెలు దాటుకుని వచ్చి మద్దతు తెలిపారని, తాను స్వయంగా జోలె పట్టి విరాళాలు సేకరించానని చెప్పారు.

శంకుస్థాపన ప్రదేశంలో చంద్రబాబు దంపతుల ప్రత్యేక పూజలు.. సాష్టాంగ ప్రణామం

రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని అమరావతి సాక్షిగా హామీ ఇచ్చారు. "అమరావతి ఇక అన్‌స్టాపబుల్. ఇది అద్వితీయం, అజేయం, అజరామరం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు దంపతులు ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. పవిత్ర మట్టి, జలాలు ఉన్న వేదిక వద్ద సాష్టాంగ ప్రణామం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి దీప హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమం రాజధాని చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది.

## ఆ అధికారుల నిర్బంధం తెలియదు..
## పాలన నా చేతుల్లో లేదు: మమతా బెనర్జీ



ఢిల్లీ: మాల్దా జిల్లాలో 'సర్' విధుల్లో ఉన్న ఏడుగురు జ్యుడీషియల్ అధికారులను నిర్బంధించిన విషయం తనకు తెలియదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. ఈ నెలలో బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారులను నిర్బంధించడం ఆ రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతోంది. సాగర్‌దిఘిలో జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, అధికారుల నిర్బంధం తనకు తెలియదని, ప్రస్తుతం పాలన తన చేతుల్లో లేదని స్పష్టం చేశారు. అధికారుల నిర్బంధానికి బాధ్యులు ఎవరో తనకు తెలియదని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయమై తనకు ఎవరూ సమాచారం కూడా ఇవ్వలేదని చెప్పారు. పరిపాలన తన చేతుల్లో లేదని, శాంతిభద్రతలను ఎన్నికల సంఘం నియంత్రిస్తోందని తెలిపారు. వారంతా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట వింటున్నారని అన్నారు. అధికారులను కూడా కేంద్రం మార్చిందని ఆరోపించారు. తన అధికారాలన్నీ ఈసీ చేతిలోకి వెళ్లాయని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వే (ఎస్ఐఆర్)పై ప్రజలు చాలా కోపంగా ఉన్నారని మమతా బెనర్జీ అన్నారు. మాల్దాలో జరిగిన అధికారుల నిర్బంధం ఘటన బీజేపీ కుట్రలో భాగమని ఆమె ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికను రద్దు చేయించి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని బీజేపీ భావిస్తోందని అన్నారు. న్యాయాధికారులకు రక్షణ కల్పించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని ఆరోపించారు. తనకు అర్ధరాత్రి సమయంలో ఒక జర్నలిస్టు ద్వారా నిర్బంధం విషయం తెలిసిందని వెల్లడించారు.

### మంచి మనసున్న కంబాల సాయి తేజ

## విద్య దేశానికి అభివృద్ధిని అన్నారు

**కొత్త గుండ్లపల్లి లోపుట్టినరోజు సందర్భంగా కంబాల సాయి తేజ యాదవ్ స్కూల్ బ్యాగులుపిల్లలకుపంపిణీ చేశారు**



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 2 ( నేటి శు భోదయ)యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని కొత్త గుండ్లపల్లి గ్రామంలో కంబాల సాయితేజ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కొత్త గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాల లో స్కూల్ విద్యార్థుల కు స్కూల్ బ్యాగ్ లు పంపిణి చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ ఛైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మరియు 7,8 వార్డ్ కౌన్సిలర్ లు పెలిమెల్లి



లావణ్య శ్రీధర్ గౌడ్,పేరబోయిన సత్యనారాయణ యాదవ్ స్కూల్ ఛైర్పర్సన్ కంబాల నవనీత,హెడ్మాస్టర్ వెంకన్న మరియు టీచర్ వాని,మరియు కంబాల జహంగీర్,పాండు, పెరబోయిన మహేందర్, బండి అనిల్,బండ రాజు, ముక్కర్ల రాజు, కంబాల నరసింహ... మరియు గ్రామ యువత ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## బోనకల్‌లో ఘనంగా శోభాయాత్ర



బోనకల్ :: మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలో హిందూ బంధువుల ఐక్యతతో శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శివాలయం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర సాయిబాబా గుడి వద్ద ఆంజనేయ స్వామి విగ్రహం వరకు భక్తి శ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భజనలు, నినాదాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.శోభాయాత్ర హిందూ పండుగలలో భక్తి, ఐక్యత మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచింది. ముఖ్యంగా శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి వంటి సందర్భాల్లో నిర్వహించే ఈ యాత్రలు ధర్మ ప్రచారం, సామాజిక సామరస్యం మరియు భగవంతుని పట్ల కృతజ్ఞతను తెలియజేస్తాయి.ఈ సందర్భంగా భక్తులు తమ భక్తి, విశ్వాసాలను బహిరంగంగా వ్యక్తపరచడంతో పాటు, హిందూ సంప్రదాయాలను తదుపరి తరాలకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. వేలాది మంది ఒకే చోట చేరి ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.హైదరాబాద్, మహారాష్ట్ర వంటి ప్రాంతాల్లో జరుగుతున్నట్లే బోనకల్‌లో కూడా కాషాయ జెండాలు, “జై శ్రీరామ్” నినాదాలతో శోభాయాత్ర వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన హిందూ బంధువులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 02 నేటి శుభోదయ :బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు.ఆయా తరగతి గదులను సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.విధులు నిర్వర్తిస్తున్న అధికారులు,సిబ్బందితో ఎవరైనా సెల్ ఫోన్లు తెచ్చారా అని ఆరా తీశారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తేకూడదని,కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని నిర్వాహకులను ఆదేశించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని సూచించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు,ప్రథమ చికిత్స,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా,కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సీ.సీ కెమెరా రికార్డింగ్ నడుమ ప్రశ్న పత్రాల సీళ్లు తెరిచారా లేదా అని తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మంగళ ఉన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 02 నేటి శుభోదయ :సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు.అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,జిల్లా వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి సుజయ్,రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వండి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్**




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: కనీసం ఇల్లు కూడా లేని కటిక పేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. 99 రోజుల ప్రణాళిక గ్రామసభలలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని గురువారం 28, 30, 32 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు లేని వందలాది నిరుపేద కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఎంతో కాలంగా కిరాయి ఇళ్లలోనే జీవనం సాగిస్తున్న కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ఈ సమస్యపై సిపిఐ పార్టీ తరఫున పలు మార్లు ప్రభుత్వాలకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఈ సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడిగా మంత్రి ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు విషయంపై సానుకూల నిర్ణయం తీసుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం ఇళ్ల స్థలాలు, ఇళ్ల మంజూరు అంశంపై గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేయాలని సభను ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలో సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి దండి శ్రీజ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడ కంటి చిన్న వెంకటరెడ్డి సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ ఆయా వార్డుల మున్సిపాలిటీ నాయకులు , సిపిఐ అధ్యక్ష- కార్యదర్శులు , యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతిలో అందరూ భాగస్వాములు కావాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు**
**అట్టహాసంగా ప్రజా పాలన**
**– ప్రగతి ప్రణాళిక గ్రామ సభలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 02 నేటి శుభోదయ :పల్లెలు,పట్టణాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మోస్రా మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు.జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో గ్రామసభకు శ్రీకారం చుట్టారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.తమ సమస్యలను ప్రజలు రాతపూర్వకంగా తెలియజేసేందుకు వీలుగా గ్రామ సభ వేదిక వద్ద ఫిర్యాదుల బాక్సును అందుబాటులో ఉంచారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను గ్రామ సభలో ఒక్కో పథకం వారీగా పేరుపేరున ప్రకటించారు.పంట రుణాల మాఫీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్ల పథకం,గృహ జ్యోతి,చేయూత పథకం,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు,కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,సన్న ధాన్యంకు బోనస్ చెల్లింపు తదితర వాటి ద్వారా గ్రామంలో లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు.పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి గ్రామసభలో తమ అనుభవాలను తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రగతి,సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం “ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు.గ్రామ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర ప్రణాళిక రూపొందించడానికి,గ్రామ సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని తెలిపారు.ప్రభుత్వం రైతు భరోసా పథకం,ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500/-కి గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్),కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్,చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని,లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు.ఎక్కడైనా అవకతవకలు జరిగితే అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తేవాలని సూచించారు.అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే,ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు.ముఖ్యంగా తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని,త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు.గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గుడిసెలలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం,అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకం,మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనుందని వివరించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు.మహిళలు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని,తగిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని హితవు పలికారు.వేసవిలో సంక్రమించే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ముందస్తుగానే తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించారు.గ్రామ సభలో మోస్రా సర్పంచ్ శ్రీకాంత్,మండల ప్రత్యేక అధికారి రతన్,ఎం.పీ.డీ.ఓ శ్రీనివాస్,ఎం.పీ.ఓ వెంకటేశ్వర్లు,గ్రామ కార్యదర్శి శ్రవణ్,వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అందరి భాగస్వామ్యంతోనే సత్వర ప్రగతి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు**
**అట్టహాసంగా ప్రజా పాలన**
**– ప్రగతి ప్రణాళిక వార్డు సభలు**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 02 నేటి శుభోదయ :పల్లెలు,పట్టణాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు.ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సత్వర ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలోని 26,35వ వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో కలెక్టర్ పాల్గొన్నారు.జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో సభలకు శ్రీకారం చుట్టారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.తమ సమస్యలను ప్రజలు రాతపూర్వకంగా తెలియజేసేందుకు వీలుగా వార్డు సభ వేదికల వద్ద ఫిర్యాదుల బాక్సులను అందుబాటులో ఉంచారు.వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను ఒక్కో పథకం వారీగా పేరుపేరున ప్రకటించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం,గృహ జ్యోతి,చేయూత పథకం,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు,కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు.పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల తమకు చేకూరిన ప్రయోజనాల గురించి వార్డు సభలలో తమ అనుభవాలను తెలియజేస్తూ,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ,రాష్ట్ర ప్రగతి,సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం “ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు.పట్టణ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అందరి అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్ర ప్రణాళిక రూపొందించడానికి,సమస్యల పరిష్కారానికి ఈ సభలు దోహదపడతాయని తెలిపారు.ప్రభుత్వం రైతు భరోసా పథకం,ఇందిరమ్మ ఇండ్లు,మహాలక్ష్మి పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500/-కి గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్),కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్,చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని,లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు.ఎక్కడైనా అవకతవకలు జరిగితే అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తేవాలని సూచించారు.అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే,ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు.ముఖ్యంగా తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని,త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు.గుడిసెలు లేని తెలంగాణగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా గుడిసెలలో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరీలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, అంగన్వాడీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహార పథకం,మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనుందని వివరించారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు చేరేలా అధికారులు,స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సూచించారు.కాగా 26వ వార్డులో రేఖమ్మ అనే మహిళ భర్త ఇటీవలే మృతి చెందగా,ఆమెకు రెండు పడక గదుల ఇల్లు మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని విడనాడాలని,పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని,చెత్త సేకరణ కోసం ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ వాహనాల సిబ్బందికి తడి-పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా వార్డుల అభివృద్ధిపై స్థానికుల నుండి అభిప్రాయాలు సేకరించారు.వార్డు సభలలో బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి,కమిషనర్ జాదవ్ కృష్ణ,కార్పొరేటర్ దామోదర్,ఏసీపీ శ్రీనివాస్,ట్రాన్స్కో ఏడీఈ ముఖ్తార్,వివిధ శాఖల అధికారులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## మోకాళ్ళు, తుంటి నొప్పితో బాధ బాధపడుతున్న వారికి అందుబాటులో వైద్యం

**అతి తక్కువ ఖర్చుతో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ లో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్స**




ఖమ్మం, నేటి శుభోదయ :::; ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోబోటిక్ కీలు మార్పిడి శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగిన యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ కి చెందిన ప్రముఖ కీలు మార్పిడి శస్త్రచికిత్స అర్థరోస్కోపీ, ట్రామా నిపుణులు డా.అభిషేక్ బర్లీ మాట్లాడారు. ఇటీవల కాలంలో ఖమ్మం ప్రాంతం నుండి పి సురోచనా , టీ దేవచ్చమ్మ విపరీతమైన మోకాళ్ళ నొప్పితో, బి రాజు తుంటి నొప్పితో బాధపడుతూ యశోద హాస్పిటల్ సోమాజిగూడ కి రావడం జరిగిందని తెలిపారు. వారికి సర్జికల్ ప్రొఫైల్ చేసిన తర్వాత అధునిక సదుపాయలతో అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించామని తెలిపారు.

ఒక్కసారి మోకాళ్ళు లేదా తుంటి మార్పిడి చేయించుకుంటే సుమారుగా 30 సంవత్సరాలు వరకు మళ్లీ ఆపరేషన్ తో పని లేకుండా ఉంటుందన్నారు .

ఒక నెల వరకు ఫిజియోథెరపీ చేపించుకోవాలని సూచించారు . బాడీ ఫిట్నెస్ ను బట్టి ఒకేసారి రెండు మోకాళ్ళకు ఒకసారి ఆపరేషన్ చేయొచ్చని పేర్కొన్నారు .

చాలామంది ఆపరేషన్ ఫెయిల్ అయిద్దామో దాని వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమో అని భయపడతారు, అలాంటి అపోహాలు ఏమి పడద్దని ఆపరేషన్ చేసిన తర్వాత 24 గంటల్లో లేచి నడవచ్చని అన్నారు .

ఆపరేషన్ చేయించుకున్న వారు కన్సేషన్ డాక్టర్ కొరకు హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మం చుట్టుపక్క పరిసరాల ప్రాంత వాసులకు ప్రతి నెల మొదటి గురువారం ఎమ్మెస్ (ఆర్థో) డాక్టర్ అందుబాటులో ఉంటారని కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

ఈ కార్యక్రమంలో డాక్టర్ జి విక్రమ్ కుమార్ , శ్రీధర్ రావు , బాల కృష్ణ , నవీన్ , నాగార్జున పాల్గొన్నారు .

### డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలలో

## అందరూ పాల్గొని విజయవంతం చేయాలి


**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**– ఉదయం 9.00 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలల అలంకరణ**

**– ఉదయం 10.30 గంటలకు అంబేద్కర్ భవన్ లో జయంతి కార్యక్రమం**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ 5న జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 5న ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 9.00 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 10.30 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యమని,ప్రజల సమస్యలు స్వీకరించి పరిష్కారానికి తగు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ అన్నారు. గురువారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం 19వ డివిజన్ వార్డు సభ జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జనరంజక ప్రజాపాలన జరుగుతోందని,వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. నాయకులు బొమ్మ ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పరేషన్,రెవెన్యూ,విద్యుత్ అధికారులు ఆర్పీ వర్కర్లు పాల్గొన్నారు. ప్రజలు అందించిన వినతి పత్రాలు స్వీకరించారు.



## ఖమ్మం ఘనంగా నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం లకారం ట్యాంక్ బండ్ పై ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన అనంతరం ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు అని అన్నారు. సామాన్య ప్రజల హక్కుల కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప యోధుడు పాపన్న గౌడ్ ని తెలిపారు. ఆయన చూపిన ధైర్యం, త్యాగం, నాయకత్వం నేటి యువతకు ఆదర్శమని చెప్పారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మహనీయుల జయంతులను కేవలం ఆచారంగా మాత్రమే నిర్వహిస్తూ, వారి ఆశయాలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సామాన్య ప్రజల సంక్షేమం, బలహీన వర్గాల అభివృద్ధి, యువతకు ఉపాధి వంటి అంశాల్లో ప్రభుత్వం హామీలు ఇచ్చినా అమలు చేయడంలో విఫలమైందని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల ప్రకారం ప్రజలకు న్యాయం జరిగే విధంగా పాలన ఉండాలని, ప్రజల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్ , మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, రఘునాధపాలెం మండల పార్టీ అధ్యక్షులు అజ్మీర వీరు నాయక్, కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ప్రచార కార్యదర్శి షకీనా, ఖమ్మం త్రీ టౌన్ యూత్ కన్వీనర్ మాటేటి కిరణ్, లింగన్న బోయిన సతీష్, పొదిలి నాగరాజు, ఆరింపుల వీరభద్రం, ఎస్ సి సెల్ ఒకటో పట్టణ ఎస్ సి సెల్ కన్వీనర్ నెమల కిషోర్,ఉబ్బనపల్లి నిరోషా, చిట్టెంశెట్టి పరమేష్, కోడి రెక్కల ఉమాశంకర్, కందాల వీరేందర్, బిఆర్ టియు ఆటో యూనియన్ నాయకుడు సత్తార్మియా, ఉస్మాన్, రఫీ, గోగుల వీరన్న, నన్నే, కోటి, మదర్, తోడేటి లింగరాజు, నాగేశ్వరరావు, పోలే పొంగు వెంకట్, సాజిద్, కర్ణకోటి ఉపేందర్, కూచిపూడి కిషోర్, మాధవి, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను నెరవేర్చాలి

**: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**

**సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు, తెలంగాణ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, బచ్చు విజయ్ కుమార్, నూతి సత్యనారాయణ గౌడ్ డి.సి.సి. అధ్యక్షులు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, అమరగాని వెంకన్న, వడ్డెబోయిన నరసింహ గౌడ్, మార్కం లింగయ్య గౌడ్, ఉడుగు శ్రీనివాస గౌడ్, డాక్టర్ శ్రీనివాస గౌడ్, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, కోడి లింగయ్య, పగడాల నాగరాజు, షేక్ షకినా, అంబాల వెంకటేశ్వరరావు, తోడేటి దుర్గాప్రసాద్, పెరుగు వెంకటరమణ యాదవ్, జక్కుల వెంకటరమణ, బెల్లం కొండ శరత్, బండి నాగేశ్వరరావు, పెల్లూరి విజయ్ కుమార్, రమణ కుమార్, రవి కుమార్, కొప్పెల్లి శ్రీనివాస్, సమ్మయ్య, బడపట్ల సుదర్శన్, యాదాల నాగేశ్వరరావు, జ్యోత్స్న నాయక్, బత్తిని రాజు, మురళీ కృష్ణ, గంగరాజు, రామకృష్ణ, మాధవి, సతీష్, ముత్యాల రావు, వీరయ్య, మొగలయ్య, చందర్ రావు, రామకృష్ణ, బిసి కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే గ్రామసభలు సర్పంచ్ దేశపాగ నరసింహ



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందుపల్లి గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు గ్రామసభలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 6 గ్యారంటీ ల గురించి ప్రజలకు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో ఇంకా గ్రామంలోని సమస్యల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యంగా.. గ్రామంలోని ముఖ్యమైన సమస్యల గురించి చర్చించరు. కరెంటు, వాటర్ మెదలగు సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్



మరియు స్పెషల్ ఆఫీసర్ పి. మహేష్,గ్రామ పెద్దలు, యువకులు ఎస్ హెచ్ జి మహిళలు మరియు ప్రజా ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమని విజయవంతం చేసారు

## స్మశాన వాటిక భూమి రక్షణకు గ్రామస్తుల వినతి



శామీర్ పేట, ఏప్రిల్ 2:శామీర్పేట మండలం లో స్మశాన వాటికకు కేటాయించిన ప్రభుత్వ భూమిని రక్షించాలని గ్రామస్తులు తహసీల్దార్‌కు సుచరిత కు వినతిపత్రం సమర్పించారు. శామీర్పేట సర్వే నంబర్లు 33, 37లో ఉన్న భూమిని పూర్తిగా స్మశాన వాటికకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అదే సమయంలో సర్వే నంబర్ 30లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్మాణం వల్ల స్మశాన వాటికకు వెళ్లే దారి అడ్డంకిగా మారుతోందని పేర్కొన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాలను నిలిపివేసి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమం లో జి. విష్ణు శేఖర్, బాలేష్, మాజీ ఎంపీటీసీ సాయి తదితరులు పాల్గొన్నారు.2ఎస్ ఎమ్ పి టి 2 స్మశాన వాటికను, అక్రమానిర్మాణాన్ని తొలగించి పరిరక్షించాలి కోరుతూ తహసిల్దార్ సుచరిత కు వినతిపత్రం అందిస్తున్న శామీర్పేట గ్రామస్తులు.

# ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు

**: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**- పిల్లల సంక్షేమ పర్యవేక్షణకు గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు**

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలి**



ఖమ్మం, బోనకల్, నేటి శుభోదయ ::: ప్రజా శ్రేయస్సు కోసం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అమలు చేస్తున్న వివిధ పథకాలు, ప్రభుత్వం అమలు చేయబోయే వివిధ పథకాలను వివరించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇంటికి 5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకం ప్రవేశ పెడుతుందని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని బ్యాంకు లింకేజీ రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ద్వారా గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా గ్రామసభలో చర్చ జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పేరిట ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ తీసుకుందని అన్నారు. వైద్య శాఖ, రోడ్డు భద్రత, మహిళా సంక్షేమం, యువజన క్రీడా శాఖ, త్రాగునీటి సరఫరా, వ్యవసాయం వంటి వివిధ శాఖల ద్వారా జూన్ 12 వరకు వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహణ, గ్రామాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పన, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, మనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు దృష్టిలో ఉంచుకొని రాబోయే 5 సంవత్సరాలలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలో ప్రాధాన్యత ప్రకారం ఎంపిక చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా లబ్ధిదారులకు లబ్ది చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం, ఆశా, తల్లితండ్రులు, సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో గ్రామ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఏర్పాటు చేయాలని, బాల్య వివాహాలను అడ్డుకోవడం, పిల్లలందరూ చదువుకునేలా చూడటం, పిల్లలకు మంచి పోషకాహారం అందేలా చూడటం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పాఠశాలల వద్ద కోతుల సమస్య పరిష్కరించడం కోసం దశల వారీగా సోలార్ ఫెన్సింగ్ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేయాలని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు చాలా కీలకమని, పిల్లలు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ వంటి వాటికి అలవాటు పడవద్దని, బయట ఇచ్చే చాక్లెట్, చిరు తిండ్లను పిల్లలు తినకుండా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం గ్రామసభలో పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రజల వివరాలు ప్రదర్శించి, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ రమాదేవి, ముష్టికుంట గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్కె. సైదులు, ఎఇఓ త్రివేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అలియాబాద్‌లో వార్డు సభ



శామీర్ పేట, ఏప్రిల్ 2:అలియాబాద్ పురపాలక సంఘ పరిధిలో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభను మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సభకు అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రజలకు వివరించారు. చేయూత పెన్షన్, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, డ్వాక్రా మహిళలకు రుణాలు, స్త్రీ శక్తి క్యాంటీన్లు, వ్యవసాయ శాఖ పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏవైనా వివరాల కోసం సంబంధిత కార్యాలయాలను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇలాంటి సభలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇంటి పన్నుల వసూళ్లలో అలియాబాద్‌కు రాష్ట్ర స్థాయిలో 6వ స్థానం

అలియాబాద్ మున్సిపాలిటీ ఆర్థిక సంవత్సరం 202526లో ఇంటి పన్నుల వసూళ్లలో విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో 6వ స్థానాన్ని (91.5%) సాధించింది. ఈ సందర్భంగా పన్నుల వసూళ్లలో కృషి చూపిన బిల్ కలెక్టర్లను అధికారుల సమక్షంలో సన్మానించారు. వసూళ్లలో మొదటి స్థానం వెంకటేష్ (తుర్కపల్లి 94%), రెండవ స్థానం అనిల్ రెడ్డి (అలియాబాద్ 93%), మూడవ స్థానం ప్రశాంత్ (యాదారం 92%) సాధించారు. వీరికి అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్‌పర్సన్ కాన్రెడ్డి మాలతి, కౌన్సిల్ సభ్యులు గాదె వెంకటేష్, తూము యమున, గూడె వెంకటేశ్, గుర్క కుమార్, తలారి మౌనిక, కైరా గణేష్,స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మాలతి, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహరాజు, డీఆర్‌డీఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ రమణమూర్తి, అగ్రికల్చర్ ఏడీ వెంకట్రామ్ రెడ్డి, తహసీల్దార్ సుచరితతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.2ఎస్ ఎమ్ పి టి 1వార్డు సభ లో పన్నుల వసూలలో కృషిచేసిన బిల్ కలెక్టర్ ను సన్మానిస్తున్న అధికారులు

## ఖమ్మం కార్పొరేషన్ 53వ డివిజన్ లోని ఫ్రీడమ్ పార్కు నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ 53వ డివిజన్ పరిధిలోని ఫ్రీడమ్ పార్కు నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కాక ప్రజలు ఆఫీసులు చుట్టూ, ప్రజా ప్రతినిధులు చుట్టూ చెప్పులు రిగేలా తిరుగుతున్న పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. వార్డు సభ నిర్వహించే ముందు కనీసం రెండు రోజుల ముందే సమాచారం ఇవ్వాల్సి ఉండగా, రాత్రి ఎనిమిది గంటలకు సమాచారం ఇచ్చి మరుసటి రోజు ఉదయం పది గంటలకు ప్రోగ్రాం పెట్టడం వల్ల మీ వైఫల్యాలను మీరే బయటపెట్టుకున్నట్టుగా అనిపిస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పేద ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి మహిళకు గృహలక్ష్మి కింద రూ 2,500, వృద్ధులకు రూ 4,000 పెన్షన్, వికలాంగులకు రూ 6,000, వంట గ్యాస్ సబ్సిడీ, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, ఆడపిల్లలకు స్కూటీలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి అనేక హామీలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. కనీసం అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్లలోనైనా పారదర్శకత పాటించి నిజమైన పేదలకు అందేలా చూడాలని అధికారులను కోరారు. పేరుకే కార్పొరేటర్లను చైర్మన్‌లుగా ఉంచి, కనీస సమాచారం కూడా ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు సంబంధించిన వారికి లబ్ధి అందేలా చర్యలు తీసుకోవడం సరికాదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు, మంత్రి, ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు కూడా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో అవకాశం కల్పించి పారదర్శకంగా పని చేయాలని కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ , ఆర్ టి సి ఉద్యోగి మెరుగు రవి మున్సిపాలిటి సిబంది అంగన్వాడీ టీచర్లు, ఆర్పీలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలోనే అత్యాధునిక వైద్యం

**టేకులపల్లి రిమ్స్ హాస్పిటల్ లో ఒకే రోజు మూడు ఆపరేషన్లు విజయవంతం...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02,( నేటి శుభోదయ ),టేకులపల్లి మండల కేంద్రంలో స్థానిక రిమ్స్ హాస్పిటల్‌లో ఒకే రోజు మూడు కీలక శస్త్రచికిత్సలు గురువారం విజయవంతంగా చేశారు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఈ ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య పరికరాల సహాయంతో వైద్యులు కష్టమైన ఆపరేషన్లను కూడా చేస్తున్నట్లు టేకులపల్లి రిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఆపరేషన్లు హిస్టరెక్టమీ (గర్భ సంచి తొలగింపు),లిపోమా (కణితి గడ్డలు తొలగింపు), అపెండిక్స్ (24 గంటల తీవ్రమైన నొప్పితో అత్యవసర శస్త్రచికిత్స),ఈ మూడు శస్త్రచికిత్సలను ఎంఎస్ సర్జన్స్ బృందం నిపుణులైన గైనకాలజీ, జనరల్ సర్జన్ అనస్తీషియా వైద్యులు సమన్వయంతో నిర్వహించినట్లు రిమ్స్ హాస్పిటల్ డాక్టర్ నరేష్ తెలిపారు. శస్త్రచికిత్సలు పూర్తయ్యాక, పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ నరేష్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా చూసుకుంటున్నారని, ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు.ఆదివాసి గిరిజన ప్రాంతమైన టేకులపల్లిలో ఇలాంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఊరటనిస్తోందని, స్థానికులు వైద్యుల సేవలను ప్రశంసిస్తూ, ఆసుపత్రి నిర్వహణపై కృతజ్ఞతలు తెలిపారు.

## 12 న "నా గొంతు శృతిలోనా"



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: లక్ష్మీప్రసన్న కల్చరల్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 12 న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో 'నా గొంతు శృతిలోనా'శీర్షికన మెగా సంగీత విభావరి జరుగుతుందని సంస్థ ఆర్గనైజర్,గాయని వి.లక్ష్మీప్రసన్న తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు గాన లహరి నిర్వహించబడుతుందని,సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రఖ్యాత గాయకులచే సినీ సంగీత విభావరి వుంటుందని ఆమె వివరించారు. ఈ బ్యానర్ పై తొలిసారిగా చేపడుతున్న ఈవెంట్ కు అధిక సంఖ్యలో ప్రేక్షకులు హాజరై ఆశీర్వదించాలని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళి



నేరెడ్ మెట్, ఏప్రిల్, 2:పాపన్న గౌడ్ ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని నేరెడ్ మెట్ డివిజన్ బి ఆర్ ఎస్ యువ నాయకుడు జె కె సాయికృష్ణ గౌడ్ పేర్కొన్నారు. గురువారం నేరెడ్ మెట్ డివిజన్ పరిధిలోని నేరేడ్మెట్ ఎక్స్‌రోడ్డు వద్ద బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. పాపన్న విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.పాపన్న గౌడ్ ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైకే సాయి గౌడ్, మొరిగాడి విజయ్ కుమార్ గౌడ్, బత్తిని నరసింహ గౌడ్, జీకే శంకర్రావు, రాజేష్ గౌడ్, ఎలేందర్ గౌడ్, నవీన్ రామ్‌రాజ్, శ్యామ్ ప్రసాద్ గౌడ్, అవినాష్, రాజు, ఆంజనేయులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ బండ... గ్యాస్ బండ

గ్యాస్ బండా...
గ్యాస్ బండా...
ఎంత పని చేశావే దొంగ ముండా...
నీవే అనుకున్నాం మా అండా దండా...
మమ్మల్ని ముంచుతున్నావు కదే నిండా...
నీవు లేకుంటే పొయ్యెక్కదు కుండ...
ఎన్ని రోజులుండమంటావు తిండి లేకుండా..
చేస్తున్నావు కదే రచ్చబండ...
నీ ముఖం మండా....

నీవు లేకుంటే అయ్యింది అంతా
తల్లకిందు...
ఇంట్లో ఆడవాళ్లు వేస్తున్నారు చిందు...
బయటేమో రెస్టారెంట్లు బందు...
ఇంటా బయటా లేదు విందు...
నీవు లేకుంటే ఉండదు పసందు...

నిన్ను దోసుకునే వారికి దొరికింది సందు...
ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి ముందు...

ఎక్కడో జరిగింది యుద్ధం...
ఇక్కడేమిటి మాకీ రాద్ధాంతం...
ఏమిటో ఈ పరమార్థం...
దేవునికే తెలియాలి యదార్థం...
నిన్ను బుక్ చేసుకోవాలంటే పెడుతున్నారు
ఎన్నో ఆంక్షలు, కావడం లేదు మాకర్థం ...

ఏదేమైనా గ్యాస్ బండ తో ఎప్పటికైనా ముప్పే
దీనికి అలవాటు పడడం మన తప్పే...
అందరికీ కలగాలి కనువిప్పు...
మెల్ల మెల్లగా కట్టెల పొయ్యిలకు పెట్టాలి నిప్పు
లేకుంటే ఎక్కి కూర్చుంటుంది గ్యాస్ బండ
ధరల పై కప్పు.

# సర్వ మానవాళికి రక్షణ కల్పించిన గుడ్ ఫ్రైడే

**నేడు జరిగే గుడ్ ఫ్రైడే సిలువ యాత్ర మహా ప్రదర్శనలో పాల్గొనాలి**

**రేపు ప్రపంచ శాంతి కోసం ఖమ్మంలో రన్ ఫర్ జీసస్**

**క్రైస్తవుల మహా ర్యాలీ జరుపుతున్నాం**

**– ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: లోక రక్షకుడైన యేసు ప్రభువు అనుభవించిన శ్రమల విలువను గుడ్ ఫ్రైడే మనకు తెలియజేస్తున్నదని ఉమ్మడి జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. గురువారం స్థానిక బిషప్ హౌస్ లో జరిగిన సమావేశంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే మానవజాతానికి ,కరుణ త్యాగానికి, పరోపకారానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తనను తాను తగ్గించుకొని భూమిపై జన్మించిన ఏసుప్రభు ప్రజలందరినీ ఆధ్యాత్మిక చింతనతో జీవించాలని అందరి జీవితాలలో వెలుగులు పంచారని తెలిపారు. సర్వ మానవాళికి రక్షణ కల్పించేందుకు సిలువ ద్వారా అందరి పాప భారాన్ని తనపై సిలువతో మోసారని తెలియజేశారు. ఏసుప్రభు శ్రమలను తెలియజేస్తూ గుడ్ ఫ్రైడే రోజు శుక్రవారం రోజున ఖమ్మం వైరా రోడ్డు లోని నార్త్ ప్యారిస్ చర్చి నుంచి పురవీధుల గుండా కేథలికులతో మహాప్రదర్శన నిర్వహించనున్నామని చెప్పారు. ఖమ్మం వైరా రోడ్డు నార్త్ ప్యారిస్ నుంచి ప్రారంభమయ్యే మహా ప్రదర్శనలో సిలువతో ర్యాలీ ఉంటుందన్నారు. చర్చ్ నుంచి బయలుదేరిన ర్యాలీ జడ్పీ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్ , ఎన్టీఆర్ సర్కిల్, కొత్త బస్టాండ్ రోడ్డు, రాపర్తి నగర్ రోడ్డు , ఓవర్ బ్రిడ్జి మీదుగా కరుణగిరి పుణ్యక్షేత్రానికి చేరుకొని ప్రత్యేక గుడ్ ఫ్రైడే ప్రార్థనలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సిలువ యాత్రలో ఏసుప్రభు అనుభవించిన శ్రమల సన్నివేశాలను యువకులు ప్రదర్శిస్తారని చెప్పారు. ఈ నెల 4వ తేదీ శనివారం ప్రపంచ శాంతిని కోరుతూ ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్ నుంచి అన్ని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. పెవిలియన్ గ్రౌండ్ నుంచి శనివారం ఉదయం 6 గంటలకు బయలుదేరే శాంతి ర్యాలీ మయూరి సెంటర్ , వైరా రోడ్డు, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ రెండు కార్యక్రమాలలో విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్ సి ఎం మేత్రాసనం ప్రోక్యురేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, ఫాదర్ గోవా శౌరయ్య, ఫాదర్ జి సురేష్, ఫాదర్ ఏసు రాజు , వివిధ కమిటీల బాధ్యులు కొమ్ము ప్రసాద్, ముత్తమాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దేవరయాంజాల్

# శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాల ముగింపు



శామీర్ పేట, ఏప్రిల్ 2:శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవస్థానంలో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య జాతర, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈవో వీరేశం పర్యవేక్షణలో, దాతల సహకారంతో మార్చి 23న అర్చకులు కందాళ సీతారామాచార్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ హోమాలు, ప్రత్యేక పూజలు, కోలాటం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. నిన్న రాత్రి జాతర ఘనంగా నిర్వహించగా, ఈ రోజు తెల్లవారుజామున రథోత్సవం, చక్రతీర్థం, పూర్ణాహుతి, దోపుసేవ, పుష్పయాగం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి, దేవస్థానం మాజీ ఛైర్మన్లు దాసరి గోపాల్ రెడ్డి, పేండం లక్ష్మీనారాయణ, పన్నాల వీరారెడ్డి, పన్నాల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వలందాసు సునీత లక్ష్మి, జాతీయ కళామండలి అధ్యక్షుడు యన్ వై అశోక్, నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మామిడిపల్లి మధుసూదన్ రావు, బ్రైంకబావి కిషోర్ సాయిరెడ్డి, బ్రైంకబావి విష్ణువర్ధన్, పిన్నింటి ధర్మారెడ్డి, వలందాసు మురళి గౌడ్, మిర్యాలకర్ సాయి కుమార్, పన్నాల బాల్ రెడ్డి, పెద్ది కొండల్ రెడ్డి, బెబండి జంగారెడ్డి, పీసరి నవపాల్ రెడ్డి, తిరుపతి శంకర్ గౌడ్, డాక్టర్ సింగం రామరావు, పట్నం నర్సింహారెడ్డి, పోద్దుటూరి వెంకట నారాయణ రెడ్డి, పిన్నింటి చసుధాకర్ రెడ్డి, మోటె బాలయ్య, బర్ల అనంతరెడ్డి, కట్ట రాంరెడ్డి, బక్కోళ్ల శ్రీనివాస్, బ్రైంకబావి పట్టాభి రెడ్డి, పట్నం రాంరెడ్డి, పొట్లచెరువు నాగులు, పన్నాల నితిన్ రెడ్డి, పన్నాల శ్రీపాల్ రెడ్డి, బర్ల నరేందర్ రెడ్డి, కుకూనూర్ వినోద్, రంగప్పగారి నాగరాజ్ గౌడ్, నేమూరి రాంచందర్ గౌడ్, దండోత్కర్ రాజ్ మోహన్, అల్లే గంగాధర్, ఆకుల ఉమాపతి తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ మిత్రబృందం ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేయగా, యన్ వై గిరి బృందం, మహిళా కళాకారులు పాటలు, కోలాటం కార్యక్రమాలతో భక్తులను అలరించారు. ఉత్సవాలలో మాజీ ప్రజాప్రతినిధులు, ధర్మకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. 2ఎస్ ఎమ్ పి టి 3 సీతారామస్వామి బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న దేవాలయ కమిటీ,ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు౦


# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు విశేష స్పందన

**– 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో**

**– గ్రామసభ విజయవంతం**



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలో 20 వ వార్డ్ లో కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు అధ్యక్షతన జరిగిన గ్రామ సభ ను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరు కూడా వారి వారి సమస్యలను కౌన్సిలర్ కి విన్నవించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సి.సి. రోడ్లు ,డ్రైనేజి లు, కరెంటు సమస్యలు, వాటర్ ,పెన్షన్స్ ,కి సంబందించి ఎక్కువగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ డా.కాపా చంద్రకళ డా .మురళీకృష్ణ వారు మాట్లాడుతూ 20వ వార్డ్ ప్రజలు పెట్టుకున్న అప్లికేషన్ అన్ని కూడా వీలైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీబాయి , వంకడోత్ బిక్యా ,గుగులోత్ రాము,కృష్ణ బాబు ,షేక్ రహీం, పృథ్వి, ఖాజా , హుస్సెన్ , వంకడోత్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**– మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ**

**12 వ వార్డు సభ విజయవంతం**




వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ 12వ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత అధ్యక్షతన జరిగిన వార్డు సభ కార్యక్రమంలో ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైరా ఎస్సై రామారావు పాల్గొన్నారు, తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల అయితే నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాష్ట్రీయ గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాది నేని సునీత ప్రసాద్ వార్డులో గాంధీ పార్కు అభివృద్ధి పబ్లిక్ టాయిలెట్లు నిర్మాణం గురించి మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు .అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ మనందరం అభివృద్ధిలో భాగస్వామ్యం ,మన చుట్టూ ప్రాంతాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నివారించేందుకు ముందు చర్యలు చేపట్టడం మన బాధ్యత అన్నారు. వార్డు అభివృద్ధిపై పలుసార్లు కౌన్సిలర్ సునీత నా దృష్టికి సమస్యలను తీసుకొచ్చింది, సమస్యలను పరిష్కరిస్తాను. కౌన్సిలర్ సునీత వార్డు అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తుంది ,పలు సందర్భాల్లో ఎండను సైతం లెక్కచేయకుండా వార్డులో తిరుగుతున్న విషయాన్ని నేను చూశాను ,అభివృద్ధికి ఎప్పుడూ అండగానే ఉంటామని తెలిపారు. ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు వినియోగించుకోవాలి ,వార్డు సభలో మీ సమస్యలను దరఖాస్తు చేసుకొని మున్సిపల్ చైర్పర్సన్ మున్సిపల్ కౌన్సిలర్ ద్వారా పరిష్కారం చేసుకోవాలని సూచించారు, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే వార్డు సభలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం సునీత మాట్లాడుతూ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు , రేషన్ కార్డులు ,పింఛన్లు కళ్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ మేనేజర్ సుధీర్ ,మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ భాస్కర్ , యూ డి సి ప్రదీప్ ,బిల్ కలెక్టర్ విక్రాంత్, ఆర్పి బి సునీత, అంగన్వాడి టీచర్ సుజాత ,ఆశా వర్కర్ మహేశ్వరి, మున్సిపాలిటీ సిబ్బంది మరియు వార్డు పెద్దలు మాదినేని ప్రసాద్, కట్ట నాగేశ్వరరావు ,కట్ల నాగరాజు , మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు, రేచర్ల నాగేశ్వరరావు ,రేచర్ల రామారావు, కొత్తూరు రమణ ,రేచర్ల విశ్వనాథం, రేచర్ల వెంకటేష్, మాది నేని లక్ష్మణ్ , రేచర్ల పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## కుకునూరుపల్లిలో ‘ప్రజాపాలన

# ప్రగతి ప్రణాళిక’ గ్రామ సభ

**సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరి అందించడమే లక్ష్యం**

**: సర్పంచ్ మల్లం కనకవ్వ - ఐలయ్య**



గజ్వేల్ నియోజకవర్గం, 02 గురువారం ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ సిద్దిపేట పేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక“ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందుతున్నాయా లేదా అనే అంశంపై సర్పంచ్ అధికారులతో కలిసి చర్చించారు. వివిధ కారణాల వల్ల ఇప్పటి వరకు సంక్షేమ పథకాలు పొందని వారు, కొత్తగా అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ, తాగునీరు, ఇతర స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందడమే. ఈ 99 రోజుల ప్రణాళిక ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి సుజాత, గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్నరెడ్డి, ఉమ్మడి కొండపాక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య ముదిరాజ్, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం లావణ్య, లక్ష్మి, కవిత, శ్రీనివాస్, అదిత్య, అఖిల, శ్రీనివాస్, రమేష్, ప్రేమలత, నరేష్, సుజాత, గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు

# కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలి

**– సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్**



రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: మండలంలోని గణేశ్వరం గ్రామంలో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులతో కలిసి కల్లాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు చేస్తామని ప్రకటించి 15 రోజులు గడిచినా ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం రైతులకు తీవ్ర అన్యాయం అని విమర్శించారు. గ్రామ స్థాయిలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు పంట అమ్ముకోవాల్సి వస్తోందని, దీని వల్ల క్వింటాల్‌కు రూ.700800 వరకు నష్టం చవిచూస్తున్నారని తెలిపారు. మండలంలో

సుమారు 13,000 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలు ఆలస్యమైతే రైతులు మరింత నష్టపోయే పరిస్థితి ఉందని హెచ్చరించారు. అందువల్ల వెంటనే గణేశ్వరం గ్రామంతో పాటు రఘునాథపాలెం మండల వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, కనీస మద్దతు ధరకు పంట కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ. జబ్బార్, రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కూచిపూడి నరేష్, వల్లూరి శ్రీనివాస్ రావు, కన్నెగంటి తిరపయ్య, గుగులోతు కుమార్, కొమ్ము రాంబాబు, నల్లమోతు నాగయ్య, మండల నాయకులు బి. లక్ష్మణ్, కె. వెంకన్న తదితర సీపీఐ(ఎం) నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన గుండాల కృష్ణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక సాయిరాం ధియేటర్ ప్రాంతంలో వేసవి కాలం దృష్ట్యా శ్రీ శ్రీ శ్రీ విశ్వగురు స్ఫూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గురు వారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారుల దాహార్తి నీ తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్ లో మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ తరహా కార్యక్రమాలకు తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ రామారావు నువ్వుల రవికుమార్,జంగాల రవీంద్ర బాబు, కె.వీరన్న తదితరులు పాల్గొన్నారు




# పన్నుల్లో ముందంజ అభివృద్ధిలో వెనుకబాటు

**చీకట్లో లాల్‌గాడి మలక్‌పేట్ 15వ వార్డు ప్రజల ఆవేదన**



శామీర్‌పేట, ఏప్రిల్ 2:పన్నుల వసూళ్లలో ముందంజలో ఉన్నప్పటికీ అభివృద్ధి పనుల్లో అలియాబాద్ మున్సిపాలిటీ వెనుకబడి ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా లాల్‌గాడి మలక్‌పేట్ గ్రామంలోని 15వ వార్డు ప్రజలు కనీస మౌలిక సదుపాయాలు లేక నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే విద్యుత్ దీపాలు లేక రాత్రివేళల్లో చీకట్లోనే ప్రజలు సంచరించాల్సి వస్తోంది. రోడ్లు అధ్వాన స్థితికి చేరుకోవడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో ప్రజల జీవనం దుర్భరంగా మారింది. ఇదిలా ఉండగా, వార్డు సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సిలర్‌ను సంప్రదించాలనుకున్నా వార్డు సభల్లో కూడా అందుబాటులో లేకపోవడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రజాప్రతినిధులు సభలకు హాజరుకాకపోవడం ఏంటని వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి ప్రజలను నిర్లక్ష్యం చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా టెంట్ హౌస్ రాజు ఇంటి నుంచి ప్రాథమిక పాఠశాల వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, సీసీ రోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కనీస వసతులు లేక రోజువారీ జీవనం కష్టసాధ్యమైందని తెలిపారు. “తక్షణమే స్పందించాలి” నేమూరి నగేష్‌మాజీ వార్డు సభ్యుడు నేమూరి నగేష్ గౌడ్ మాట్లాడుతూ, “మా కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తీవ్రమైనవి. కనీస మౌలిక సదుపాయాలు కూడా లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ దీపాలు, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించాలి” అని కోరారు. “అభివృద్ధికి పెద్దపీట వేయాలి” వేముల హరిబాబుమాజీ వార్డు సభ్యుడు వేముల హరిబాబు మాట్లాడుతూ, “లాల్‌గాడి మలక్‌పేట్ గ్రామ అభివృద్ధికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలి. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, మంచినీటి సదుపాయాలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో 15వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలి” అని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.





## బూర్గుల కళావతి నరసింహ కుటుంబానికి

## 10,000/-రూ ఆర్థిక సహాయం అంబేద్కర్

# సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో..8వ వార్డు సభ్యులు రాణమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో ఎవరికీ ఎలాంటి ఆపద ఉన్న ముందుకొచ్చి అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు బుధవారం బూరుగుల కళావతి నరసింహ కుమారిని వివాహం సందర్భంగా 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేయడం జరిగింది అలాగే నూతన వధూవరులను ఆశీర్వదించి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల దాంపత్య జీవితం కొనసాగాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

## సంక్షేమ పథకాలు అర్హులకు

# అందించడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం

**: మాజీ మంత్రి ఎమ్మెల్సీ, బస్వరాజ్ సారయ్య**

వరంగల్ ప్రతినిధి : ఏఫ్రిల్ 03నేటి శుభోదయ :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఎవరికైనా పథకాలు అందని వారికి వార్డు సభ ముఖ్య ఉద్దేశమని మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య తెలిపారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కాశిబుగ్గ, వివేకానంద కాలనీ పద్మశాలి భవన్ లో డివిజన్ సభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక‘ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 2వ విడత వార్డు సభలో వివిధ రకాల పథకాలపై నిరుపేద ప్రజలు దరఖాస్తులు స్వీకరించుటకు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,విచ్చేసి తొలుత జాతీయ గీత ఆలాపనతో సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆమోదం కోసం నిర్వ హిస్తున్న వార్డు, గ్రామసభలు రెండో విడత సభలను ప్రజలు వినియోగించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో ఎవరికైనా పథకాలు అందని వారికి ఈ యొక్క సభలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందించిందని, మళ్లీ నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తోందని ఆయన అన్నారు. అదేవిదంగా కార్పొరేటర్ నరేందర్ మాట్లాడుతూ..పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజాపాలన డివిజన్ సభలో ఇందిరమ్మ ఇళ్లకు,రేషన్‌కార్డుల కోసం,ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు, రైతు భరోసాకు, 200 యూనిట్లు గృహజ్యోతి, అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేశ్వర్, జిడబ్ల్యూఎంసి సిబ్బంది చంద్రశేఖర్ ఏసీ, సంతోష్ ఈ, రంగారావు డిఈ,ప్రవీణ్ ఏఈ, సంతోష్ ఆర్ వో వార్డు ఇంచార్జ్ రతన్, మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్,గోరంట్ల రాజు, వెల్దండి లక్ష్మణ్, మార్త ఆంజనేయులు, జన్ను వేణు,సింగారపు చిరంజీవి,పెంద్యాల స్వరాజ్, తోట బాలరాజు, గంజి సాంబయ్య, లక్ష్మీనారాయణ, లక్ష్మీకాంతం గంజి సాంబయ్య,కొడారి రవి, మరియు మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి సందర్భంగా

# అన్నసమారాధన కార్యక్రమంలో రామప్రభు



మియాపూర్ నేటి శుభోదయ .. గురువారంరోజున హనుమాన్ జయంతి సందర్భంగా సంఘసేవకులు, ప్రజా నాయకులుఅట్టేపల్లి రామప్రభు మియాపూర్ విలేజ్ లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ల ఆలయసన్నిధిలో భక్తి శ్రద్ధలతో స్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల శ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అలాగే అక్కడి భక్తులతో కలసి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం హనుమాన్ జయంతి సందర్భంగా విఠల్ , శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన “అన్నసమారాధన”కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి వారి కుటుంబానికి హనుమంతుని దీవెనలు ఎల్లపుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రముఖులు, ప్రజలు, భక్తులు ఏ ఆర్ పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఆత్మకూరు మండలంలో విస్తృత పర్యటన చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 (నేటిశుభోదయ)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 2 (ప్రభ న్యూస్)ఆత్మకూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని చెరువులో గోదావరి జలాలు అలుగు పారిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొరిపిరాల గ్రామంలో మహిళ భవనం శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. పోలిమరాజుల బావి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మోదుగుగుంట గ్రామంలో మహిళ భవనం శంకుస్థాపన చేసి సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. సింగారం గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి, మహిళ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని ప్రజల సమస్యలను వినిపించుకున్నారు. కాల్వపల్లి గ్రామంలో మహిళ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, సర్వేపల్లి గ్రామంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. అదే గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే ముందుగా నిర్మాణం చేసిన మహిళ భవనాన్ని ప్రారంభించి, సీసీ రోడ్లు ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు.



## వాడి వేడిగా 36 లో డివిజన్ వార్డు సభ



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా గురువారం 36 వ డివిజన్ వార్డు సభను నిర్వహించడం జరిగింది. ఈ వార్డు సభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు హాజరై మాట్లాడుతూ ఈ గ్రామ సభల్లో ప్రజల సమస్యలు ప్రజల అవసరాలు ప్రజలకు గ్యాస్, పింఛన్లు వస్తున్నాయా లేదా అని వాటిపై చర్చించడం జరిగిందని ఈ సందర్భంగా పసుమర్తి రామ్మోహనరావు తెలియజేశారు. అదే విధంగా 36వ డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పెన్షన్లు, డ్రైనేజీ వ్యవస్థ, కరెంటు, వీధిలైన్లు పోల్స్ మధ్యతరగతి గోల్డ్ కార్మికుల సమస్యల ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని, అదే విధంగా పేదవాడి కోర్కెలు నెరవేరలేదు కాబట్టి వెంటనే నెరవేర్చాలని ఈ వార్డు సభలో తీర్మానం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఎం పవన్ కుమార్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ఉపేందర్, ఎలక్ట్రికల్ ఏఈ క్రాంతి సింహ, లైన్ ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్,అర్బన్ రెవెన్యూ విఆర్ఓ లవన్ కుమార్, అంగన్వాడి టీచర్లు, బిఎల్వోలు, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలు విన్నవించుకున్నారు. మున్సిపల్ సిబ్బంది కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు తెలియజేశారు.



## పెండ్యాల గ్రామంలో ఫరీద్ సహాబ్ (బాబు మియా) స్వర్గస్తులయ్యారు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామ దర్గా హజరత్ జిందేశా మదర్ షా వలి రహమతుల్లాలై పీఠాధిపతులు షేక్ మొహమ్మద్ ఫరీద్ సహాబ్ (బాబు మియా) మరణించడం జరిగింది ఈరోజు రాత్రి 7 గంటల అంతక్రియలు పెండ్యాల గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడమైనది. బాబు మియా చాలా మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి అని అందరితో కలిసి మెలిసి ఉండేవారని పెండ్యాల పరిసర గ్రామాల వాళ్లకి తమకు తోచిన సహాయం అందించే మంచి హృదయం ఉన్న వ్యక్తి అని ఇలాంటి పెద్దమనిషిని కోల్పోవడం చాలా బాధగా ఉందని మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా బాబుమియా గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శవంతమైనది

**--జిల్లా కలెక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 03 నేటి శుభోదయ:సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కొనియాడారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని అధికారంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి కలెక్టర్ సత్య శారద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని నిర్వహించారు. వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిబిసిడివో పుష్పలత, గౌడ సంఘం ప్రతినిధులు, పాపన్న సేవలను స్మరించుకున్నారు.

## బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ




సంగారెడ్డి ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి :హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ మరియు బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని భవాని మందిరం నుండి భవాని మందిరంలో పూజలు నిర్వహించి అనంతరం బైక్ ర్యాలీని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరావు దేశ్పాండే మరియు మందుల నాగరాజ్ కసినివాసు దోమల విజయకుమార్ ప్రారంభించారు వేలాదిమంది యువత కాషాయపు జెండాలు చేతపట్టి ద్విచక్ర వాహనాలపై జైశ్రీరామ్ జై హనుమాన్ నినాదాలు చేస్తూ సంగారెడ్డి పురవీధుల గుండా ఊరేగింపు కొనసాగింది. వైకుంటపురం ఆలయం నుండి శ్రీ వీర హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించి హనుమాన్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెల్లారు మీ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలోని మెయిన్ రోడ్ బైపాస్ రోడ్డు శోభాయాత్ర కొనసాగించడం జరిగింది అనంతరం శ్రీ వైకుంటపురం ఆలయంలో అన్న ప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు థిస్ పాండే మందుల నాగరాజు కసిని వాసు దోమల విజయకుమార్ ద్వారకా రవి సాహితీ రాము రమేష్ యశ్వంత్ శ్రీనివాస్ రెడ్డి రవిశంకర్ వెంకట్ రెడ్డి నరేన్ దేశ్పాండే తొంట సునీల్, ప్రవీణ్ బజరంగ్దళ్ నాయకులు లక్ష్మణ్,సృజన్ వెంకట్ భవాని ప్రసాద్ ప్రణయ్, ,అభిలాష్ ,విష్ణు ,సాయి, వేలాది మంది యువకులు పాల్గొన్నారు



## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ (టీవీ ఏ ఈ జెఏసి)

సంగారెడ్డి ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి :విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిసన్, అన్‌మ్యాన్డ్ మరియు పీస్ రేటు కార్మికుల సమస్యల సాధనకై తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవీ ఏ ఈ జెఏసి) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సంగారెడ్డి సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా మరియు వంటవార్పు కార్యక్రమంనిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఏసీ రాష్ట్ర నాయకులు శ్రీ ప్రశాంత్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ సంస్థలలో గత 3035 సంవత్సరాలుగా నమ్మకంగా సేవలు అందిస్తున్న కార్మికులను గత ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చినా, పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తెలిపారు. రెగ్యులర్ ఉద్యోగులకు కల్పిస్తున్న సదుపాయాలు, వసతులు ఇవ్వకుండా సవతి తల్లి ప్రేమ






చూపుతున్నారని విమర్శించారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ అమలు చేయడం వల్ల కార్మికులు గత ఎనిమిది సంవత్సరాలుగా నిరసనలు, పోరాటాలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం మరియు యాజమాన్యాల దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. విద్యార్హత ఆధారంగా ఆర్టిజన్లను రెగ్యులర్ పోస్టుల్లోకి మార్చాలని, ఒకే సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్‌గా ఏపీ ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని ప్రధాన డిమాండ్‌గా అన్ని సంఘాలు యాజమాన్యాలకు లిఖితపూర్వకంగా తెలియజేశాయని చెప్పారు. విద్యుత్ సంస్థల యాజమాన్యాలు స్పందించకపోవడంతో ఈరోజు టీవీ ఏ ఈ జెఏసి ఆధ్వర్యంలో యాజమాన్యాలకు డిమాండ్ నోటీసు అందజేయడం జరిగింది. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు జేఏసీ గా ఏర్పడిపోరాటం కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ సంస్థల యాజమాన్యాలు మరియు ప్రభుత్వం స్పందించి ఆర్టిజన్ ఉద్యోగులను పూర్తి స్థాయిలో రెగ్యులరైజ్ చేసి, రెగ్యులర్ ఉద్యోగులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ముందుగా ప్రకటించిన విధంగా ఈ నెల 7వ తేదీన 20 వేల మంది విద్యుత్ కార్మికులతో వరంగల్‌లోని టిజిఎన్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించి, తదుపరి రోజు నుండి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర కార్యదర్శి శ్రీ భోపాల్ రెడ్డి, టీవీ ఏ జెఏసి రాష్ట్ర ఖజాంచి శ్రీ ప్రశాంత్, జిల్లా నాయకులు శ్రీ దుర్గా నాయక్, శ్రీ సాదుల్ హుస్సేన్, శ్రీ రవీందర్, శ్రీ సుధాకర్, శ్రీ శివ, శ్రీ ప్రదీప్ మరియు శ్రీ శివరాజ్ సంగారెడ్డి డివిజన్ నుండి; శ్రీ మురళి మోహన్, శ్రీ ఫిరోజ్ జోగిపేట్ డివిజన్ నుండి; శ్రీ రంజిత్, శ్రీ రాజేందర్, శ్రీ సుధాకర్ పటాన్‌చెరు డివిజన్ నుండి; మరియు శ్రీ భూపాల్ రెడ్డి, శ్రీ గోపీ, శ్రీ సంతోష్ కుమార్, శ్రీ కృష్ణ , శ్రీ నర్సింలు జహీరాబాద్ డివిజన్ నుండి పాల్గొన్నారు. మొత్తం 600 మందికి పైగా ఆర్టిజన్లు హాజరయ్యారు..



## వైరా మండల లో ఘనంగాగ్రామసభలు వార్డు సభలు

**ఇందిరమ్మ ఇళ్ల విషయంలో**

**అధికారులను నిలదీసిన ప్రజలు**

**రాష్ట్ర గీతంతో గ్రామవార్డు సభలు ప్రారంభం**

**సంక్షేమ పథకాలు వివరించిన అధికారులు**

వైరా నేటి శుభోదయ: వైరా మండలంలో మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలో మరియు 20 మున్సిపల్ వార్డులలో గ్రామ వార్డు సభ ల నిర్వహణ ఘనంగా నిర్వహించారు గ్రామాల్లో సందడి వాతావరణం నెల కొంది. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 6వ తారీకు మార్చి నుండి 12వ తారీకు జూన్ వరకు 99 రోజుల పాటు కార్యచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు అందులో భాగంగా ఏప్రిల్ రెండో తారీఖున ప్రజల వద్దకే పాలన అంటూ గ్రామ సభలు వార్డు సభలను రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఘనంగానిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారులకు వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయింది. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గురువారం ప్రతిగ్రామ పంచాయతీలో గ్రామసభలో ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు ఈ గ్రామ సభలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ సభల్లో




ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామపంచాయతీకి సంక్షేమ పథకాల వివరాలు తో కూడిన మెటీరియల్ను అందించారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాలు సన్న బియ్యం సరఫరా కొత్త రేషన్ కార్డు లాంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభల్లో ప్రజలకు చదివివిని పించారు. గతంలో లబ్ధిదారుల పొందిన ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు వివరాలను చదివి వినిపించారు కొన్నిచోట్ల ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు జరిగాయని గ్రామ సభల్లో ప్రజలు అధికారులకు విన్నవించారు రైతుబంధు పెన్షన్లు ఉన్నవారికి వచ్చాయని నిరుపేదలకు పేదలకు అందలేదని మున్సిపాలిటీ పరిధిలోని15 వ వార్డు దిద్దుపుడి గ్రామంలో ప్రజలు గ్రామ సభలో ఇందిరమ్మ ఇల్లు పేదలకు సంక్షేమ పథకాలు అందటం లేదని నిరసన వ్యక్తం చేసి అధికారం నిలదీశారు గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు చెప్పి ఇప్పుడు ఈ వార్డు సభలో తమ పేరు లేకపోగా తమకు స్థలమే లేదంటూ అధికారులు చెప్పడంతో బాధితులు అధికారులు నిలదీశారు గతంలో తమ ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నామని ఇంటి స్థలం కూడా ఉందని పత్రంలో తెలిపామని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు మండల



నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం అంటూ గ్రామవార్డుసభలుప్రారంభమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించారు వివిధ ప్రభుత్వశాఖలుఅమలుపరుస్తున్న కార్యక్రమాలను వివరించారు రాష్ట్ర

అధికారులు మాట్లాడుతూ గతంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు ఇచ్చిన లబ్ధిదారుల విషయం వాస్తవని అట్టి స్థలంలో దేవాలయానికి చెందిన భూములు ఉన్నాయని రికార్డు చెబుతున్నాయని అందుకే వారి ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లురద్దు చేశామని వారు తెలిపారు అయినా ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారులు తెలిపారు. వాటిని వెంటనే గుర్తించే పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు లబ్ధి పొందని వారు గృహ జ్యోతి ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు రాని లబ్ధిదారులు దరఖాస్తులను అందించాలని అధికారులు తెలిపారు. వైరా లోని అన్ని మున్సిపల్ వార్డులలో వార్డు సభలను నిర్వహించారు వార్డు సభలకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. గ్రామ వార్డు సభలలో సర్పంచ్ కౌన్సిలర్లు అధ్యక్షతన సభలు నిర్వహించారు వైరాలో 6.12.20వార్డు సభల్లో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ముఖ్య అతిథిగా పాల్గొని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా విజయవంతం చేయాలని ఆమె ప్రజలకు సూచించారు. కొన్నిచోట్ల వార్డులలో ముఖ్యంగా వైరా గాంధీ చౌక్ లో ఉన్న సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో అన్ని చక్కపరచుకోవచ్చునని దీనికి ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. గ్రామ వార్డు సభల్లో ప్రజలు అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజల వద్దకే పాలన కార్యక్రమం గ్రామసభ వార్డు సభలు పండుగ వాతావరణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు

## మహిళల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

**పంచాయతీ రాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్.**

**ప్రజాపాలనప్రగతి ప్రణాళికతో గ్రామాల్లో సంక్షేమం విస్తరణ**

**: కలెక్టర్ పి. ప్రావీణ్య. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరాలి.**

ఽసంగారెడ్డి , ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి కొండాపూర్ మండలం తోగార్పల్లి గ్రామంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. గ్రామ సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగాన్ని గ్రామ ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామంలో అమలవుతున్న పలు కీలక పథకాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతి రాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ... జిల్లాలో అధిక శాతం అధికారులుగా మహిళలే ఉన్నారని, మహిళలు పనిచేస్తే సాధించలేనిది ఏదీ లేదని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, శానిటేషన్ పనులు, గ్రామపంచాయతీ భవనాలు, సంఘ భవనాలు నిర్మించుకోవచ్చని వివరించారు. ఉపాధి కార్డుదారులకు 100 రోజుల పని కల్పించాలని, వేసవిలో కూలీలకు తాగునీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్త వేరు చేసి అందించాలని సూచించారు. గ్రామ సభలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించి, స్వయం సహాయ సంఘాలకు రుణాలు, డిజిటల్ హెల్త్ కార్డులు, జీవనోపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలను బస్సు, పెట్రోల్ బంక్ యజమానులుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించవచ్చునని అన్నారు .

ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇప్పటికే గ్రామాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామని, రాబోయే 90 రోజుల్లో శాఖల వారీగా పది ముఖ్య అంశాలపై కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.




గ్రామాలలో అమలవుతున్న పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు తమ అర్జీలు, అభ్యంతరాలు, సూచనలు సమర్పించాలని సూచించారు.

జిల్లాలో రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి రూ.12,000 చొప్పున రైతులకు ఆర్థిక సహాయం అందిస్తూ 2025-26 యాసంగి సీజన్‌కు రూ.167 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో 12649 మంది లబ్ధిదారులకు ఎంపిక చేసిన 443 ఇండ్లు పూర్తి స్థాయిలో నిర్మాణం వివిధ దశల నిర్మాణం లోఉన్న ఇండ్లకు రూ.163 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరాశ్రయులకు స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో డిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు దాదాపు 4.98 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.224.68 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు తెలిపారు. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం కింద జిల్లాలో 1,76,570 మందికి రూ.22 కోట్ల సబ్సిడీ అందించగా, గృహజ్యోతి పథకం కింద 2,17,527 లబ్ధిదారులకు రూ.165.39 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తూ, 2,14,785 టన్నుల కొనుగోలు చేసి రూ.10.73 కోట్ల బోనస్ రైతులకు అందించినట్లు తెలిపారు .చేయూత పథకం, సామాజిక భద్రత పెన్షన్లు, కింద 1,52,571 మందికి రూ.36.02 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. జిల్లా లో 2025-26 ఆర్థిక సంవత్సరం నకుగాను మహిళా శక్తి పథకం కింద 13,525 స్వయం సహాయ సంఘాలకు రూ.801.33 కోట్ల రుణాలు, 15,074 గ్రూపులకు వడ్డీ లేని ఋణాలు రూ.49.70 కోట్ల రూపాయలు అందించడం జరిగింది .ఇందిరమ్మ చీరల పథకం కింద 1,98,560 చీరలు పంపిణీ చేయగా, ఆహార భద్రత కింద 51,490 కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, 1,56,720 మందికి లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ప్రతి నెల 9017 మెట్రిక్ టన్నుల సబ్సిడీ బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు .

ప్రభుతం కొత్తగా అల్పాహారం పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,దివ్యాంగ విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, మధ్యాహ్నం భోజనం పథకం ఇంటర్నెట్ వరకు విస్తరణ, పంటల సహజ సేంద్రియ వ్యవసాయం పంటల వైవిధ్య కరణ వంటి పథకాలను చేపట్టనున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని, గ్రామ సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా సభకు హాజరైన లబ్ధిదారులు రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతులు,సంక్షేమ పథకాల లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తోగరుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా భవనం పనులను పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, ఉపాధి హామీ పథకం కింద గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ దివ్య దేవరాజన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, పీడీ డీఆర్‌డీఓ జ్యోతి, గ్రామ సర్పంచ్ దివ్య వాణి ప్రశాంత్ గౌడ్, ఉపసర్పంచ్ , ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ క్వార్టర్స్ పైప్ లైన్ రోడ్డులో శ్రీ వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 2(నేటి శుభోదయ):మణికొండ క్వార్టర్స్ పైప్ లైన్ రోడ్డులో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ద్వారా గురువారం పౌర్ణిమ రోజున రామ భక్త హనుమాన్ జన్మదిన వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించడం జరిగిందని విఆర్ 4 సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తెలిపారు.అనంతరం మండువ మధుసూదన్ శర్మ పౌరహిత్యంలో ట్రస్టు ద్వారా ఎలాంటి రుసుం వసూలు చేయకుండా సంపూర్ణ పూజా సామాగ్రి సమకూరుస్తూ సామూహిక శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతం వినూత్న రీతిలో బ్రహ్మాండంగా నిర్వహించి,వ్రతములో దరిదాపు శతజోడి పుణ్య దంపతులు,వారి బంధు మిత్రులు,సన్నిహితులు వ్రతములో పాల్గొనీ తీర్థ ప్రసాదములు స్వీకరించి, వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ తరపున సేవలందించిన అన్నప్రసాద వితరణలో పాల్గొనడం జరిగినదనీ మేనేజింగ్ ట్రస్టీ అందె



లక్ష్మణ్ రావు తెలిపారు.పూజలో పాల్గొన్న దంపతులు,ఆలయానికి విచ్చేసిన భక్త జనుల సమక్షములో వ్రతము జరుపుటకు సహయ సహకార లందించిన ఆలయ కమిటీ సభ్యులకు,బ్రహ్మోత్తములకు ట్రస్టు ద్వారా దుశ్శలవాలు కప్పి ఇతోచిత చిరు సత్కారం చేశారు.కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్,ధర్మపురి సుమనళిని,హరి హరనాథ్ రెడ్డి,మోహన్ కుమార్,పాణిగ్రహి,ఆలయ పూజారి విశ్వనాథ్ శర్మ కమిటీ సభ్యులు జొన్నాడ లక్ష్మయ్య,ధనేశ్వర్,కేశవచారి,పాండు,జ్ఞానేశ్వర్,సదానందం, మల్లేష్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు అందుకున్న చిన్నారులు

**క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సాధ్యం**

**-ప్రిన్సిపల్ శ్వేతా రెడ్డి**



హైదరాబాద్, చింతల్ :: చింతల్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో 5వ తరగతి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకొని ఆనందం వ్యక్తం చేశారు. గురువారం నిర్వహించిన ఈ గ్రాడ్యుయేషన్ సెర్మనీలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రయాణంలో మరో మైలురాయిని చేరుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి, డీన్ సైదులు విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో మాట్లాడిన శ్వేతా రెడ్డి, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సాధ్యమని సూచించారు.ఈ వేడుకలకు కూకట్పల్లి ఏ.జీ.ఎం శివరామకృష్ణ, ఆర్.ఐ పద్మజ, కోఆర్డినేటర్స్ మురళీకృష్ణ, వెంకట శివ, ప్రైమరీ కోఆర్డినేటర్ స్వరూప రాణి, ప్రైమరీ ఇంచార్జ్ లావణ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అంజలీదేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.

## పన్నూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం

**- పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్**



మంథని,ఏప్రిల్ -02,నేటి శుభోదయ: మంథని డివిజన్ లోని రామగిరి మండలం పన్నూర్ గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్ , ఎంపీడీఓ శైలజా రాణి , సైబర్ క్రైమ్ ఎస్ఐ రాంబాబు హాజరయ్యారు.సమావేశంలో రైతు భరోసా పథకం, సన్న రకం వడ్ల కొనుగోలు బోనస్ (రూ.500), ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్), చేయూత పెన్షన్స్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. ప్రభుత్వ పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించారు. కొత్త పథకాలైన ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా ద్వారా ఆర్థిక సహాయం, ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం తో పాటు మధ్యాహ్న భోజన పథకాలు అమలులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్



వాహానాల పంపిణీతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావేటి మల్లీశ్వరి , కార్యదర్శి హేమలత వార్డు సభ్యులు మున్ని, స్వప్న, రమ, అరుణ, ప్రదీప్, ప్రశాంత్, కృష్ణ కుమార్, గ్రామ స్థాయి అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధి దిశగా ఈ గ్రామ సభ విజయవంతంగా నిర్వహించబడింది.

## 2బి.హెచ్.కె హౌసింగ్ స్కీమ్‌లో వాణిజ్య దుకాణాల వేలం ప్రకటన



| క్రమ సంఖ్య | దుకాణాలు ఉన్న ప్రాంతం | వేలం నిర్వహించే అధికారి మరియు వేదిక | ఖాళీ దుకాణాల సంఖ్య | వైశాల్యం (చదరపు అడుగులు) | చదరపు అడుగు ధర (రూ.) | వేలం తేదీ |
|---|---|---|---|---|---|---|
| 1 | తట్టిఅన్నారం (నాగోల్ సమీపంలో) | RDO, ఇబ్రహీంపట్నం ఆఫీస్ | 52 | 21 చ.అ నుండి 272 చ.అ వరకు | 2000/- నుండి 4000/- వరకు | 09.04.2026 |
| 2 | పాటిగూడ (బొమ్మలగుడి సమీపంలో) | RDO, ఇబ్రహీంపట్నం ఆఫీస్ | 8 | 167 చ.అ నుండి 222 చ.అ వరకు | 2500 /- నుండి 3000/- వరకు | 09.04.2026 |
| 3 | తిమ్మాయిగూడ (నాగోల్ నుండి ఓ.ఆర్.ఆర్ ఎగ్జిట్ నెం:10 కి వెళ్లే దారిలో) | RDO, ఇబ్రహీంపట్నం ఆఫీస్ | 20 | 77 చ.అ నుండి 231 చ.అ వరకు | 1500/- | 09.04.2026 |
| 4 | అబ్దుల్లాపూర్ (అబ్దుల్లాపూర్‌మెట్ దగ్గరలో) | RDO, ఇబ్రహీంపట్నం ఆఫీస్ | 12 | 77 చ.అ నుండి 235 చ.అ వరకు | 1500/- | 09.04.2026 |
| 5 | మంఖాల్ -II (తుక్కుగూడ దగ్గరలో) | RDO, కందుకూర్ ఆఫీస్ | 35 | 189 చ.అ నుండి 231 చ.అ వరకు | 2500/- | 10.04.2026 |
| 6 | మనసాన్ పల్లి -I & II (మహేశ్వరం) | RDO, కందుకూర్ ఆఫీస్ | 57 | 130 చ.అ నుండి - 266 చ.అ వరకు | 2000/- నుండి 2200 /- వరకు | 10.04.2026 |
| 7 | నార్సింగి (కోకాపేట దగ్గరలో) | RDO, రాజేంద్రనగర్ ఆఫీస్ | 10 | 81 చ.అ నుండి 216 చ.అ వరకు | 5000/- | 10.04.202 |
| 8 | శంకర్ పల్లి-I & II | RDO, చేవెళ్ల ఆఫీస్ | 79 | 60 చ.అ నుండి 180 చ.అ వరకు | 2200/- | 10.04.202 |

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:)రంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించబడిన 2 బీహెచ్ కే గృహ యూనిట్లను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు జిల్లా కలెక్టర్/ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హౌసింగ్) తెలిపారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న ఈ గృహాలను "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిలో వేలం వేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఈ వేలం కార్యక్రమం ఏప్రిల్ 9 మరియు 10,2026 తేదీలలో నిర్వహించబడనుంది.ఉదయం 9:30 గంటల నుండి 11:00 గంటల వరకు ఈఎండి చెల్లించిన అభ్యర్థులు వేలంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. జిల్లాలోని తాటిఅన్నారం, పడిగౌడ, తిమ్మాపురం, అబ్బుల్లాపూర్, మంగళ్‌పల్లి, మాన్సాన్‌పల్లి, నార్సింగి, శంకర్‌పల్లి వంటి ప్రాంతాల్లో గల గృహ యూనిట్లు ఈ వేలంలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.మొత్తం గృహ యూనిట్ల సంఖ్య గణనీయంగా ఉండగా,వివిధ ధరల పరిధిలో ఈ ఇండ్లు లభ్యమవుతాయని పేర్కొన్నారు.వేలంలో పాల్గొనదలచిన వారు రూ.36,000 ఈఎండిను డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో "జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా" పేరిట చెల్లించాల్సి ఉంటుంది. వేలంలో పొందిన గృహాలను యథాతథ స్థితిలోనే స్వీకరించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం సంబంధిత ఆర్డీవో కార్యాలయాల పరిధిలో నిర్వహించబడుతుందని,మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలని సూచించారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:పిడి హౌసింగ్:9063191168,8712032727,ఆర్డీవో ఇబ్రహీంపట్నం:9000699051,ఆర్డీవో కందుకూరు:95515024223, /7601055677,ఆర్డీవో రాజేంద్రనగర్: 9010546941,ఆర్డీవో చేవెళ్ల: 8008013151.....

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు సి ఎస్.రామకృష్ణ రావు

రాజేంద్రనగర్,ఏప్రిల్02(నేటి శుభోదయ):99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా..గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు,జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా..ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి,ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు.అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు.రైతు రుణ మాఫీ,రైతు బీమా,ఇందిరమ్మ ఇళ్లు,స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు,కొత్త రేషన్ కార్డులు,పాస్ బుక్కులు,సన్న బియ్యం పంపిణీ,వైద్య సేవలు,తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు.అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం,ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా,మధ్యాహ్న భోజన



పథకం-ఇంటర్మీడియట్ కు విస్తరణ,విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు,పంటల వైవిధ్యం,సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన



కల్పించారు.ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ..ప్రజా ప్రభుత్వంలో నిరుపేద లైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సి.ఎస్.కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది గౌరవ ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు.మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు,కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అన్ని హాస్టళ్లు,స్కూళ్లలో డైట్ ఛార్జీలు,కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం,వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,స్కూల్ యూనిఫాం కుట్టే పనులు,ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.తాగునీరు,రహదారులు,పారిశుద్ధ్యం,విద్య,వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.రైతు భరోసా,గృహ జ్యోతి,మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని,అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం,పిల్లల విద్యపై దృష్టి పెట్టడం,ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ



వహించాలని అన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు,దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సిఎస్ అందజేశారు.గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సిఎస్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి,డిపిఓ సురేష్ మోహన్,జిల్లా అధికారులు శ్రీలత,సురేష్,వనజాత,శ్రీలక్ష్మి,లలితా దేవి,తాసిల్దార్,ఎంపీడీవో,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇదేనా ప్రజా పాలన...- ఒక్కపనైనా సక్కగా చేశారా

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సభలలో అధికారులను నిలదీసిన టిఆర్ఎస్ కార్పొరేటర్ షేక్ మక్బూల్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఆశ చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడుస్తున్నా కూడా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా ప్రజాపాలన కొనసాగుతుందని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభలకు విచ్చేసిన అధికారులను ఇదేనా మీ ప్రజా పాలన సమస్యలు పరిష్కరించని పాలకులను ప్రజలు గద్దె దించే రోజు ఆసన్నమైందని భారత రాష్ట్ర సమితి పార్టీ 23వ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ అన్నారు. గురువారం సభల నిర్వహణ లో భాగంగా 23 వ డివిజన్ ముస్తఫా నగర్ లో జరిగిన సభలో ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నలతో ముంచెత్తి అధికారులను కార్పొరేటర్ షేక్ మహబూబ్ నిలదీశారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కనీసం డివిజన్లోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించలేకపోతుందని గ్రామానికి పట్టుకోవాలి దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని గ్రామాలని బాగు చేయలేని ఈ ప్రభుత్వం నగరాన్ని కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా డెవలప్ చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలోని అన్ని కార్పొరేషన్ డివిజన్ల లలో భర్తను కోల్పోయిన వితంతు మహిళలు దరఖాస్తు చేసుకొని రెండేళు గడుస్తున్నా కూడా వారికి వితంతు పింఛన్ ఒంటరి మహిళ పింఛను అందించలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన విమర్శించారు.. తమ 23వ డివిజన్లో 72 గంటలలో సమస్యల నుండి పరిష్కరించని యెడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రజలు సహనంతో ఏమీలేరని, అధ్వాన్నమైన ప్రజాపాలన పట్ల ఆగ్రహంతో ఉన్నారని, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా చిన్న చిన్న మరమ్మత్తుల సమస్యలను కూడా పరిష్కరించని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజు ఆసన్నమైందని ఆయన అన్నారు. తమ 23 వ డివిజన్లోముస్తాఫానగర్ జంక్షన్ లో స్పీడ్‌బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, ముస్తాఫానగర్- 2, అండ్ 4 రొడ్డులో, సిసి డ్రైన్ లు, రొడ్డ నిర్మాణం చేయాలని, పాకబండ బజార్ ప్రాతం వద్ద సిసి రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. విధ్యానగర్ వెనక భాగంలో సీసీ రోడ్లు, డ్రైన్, శాంతినగర రొడ్డు నెం-1 సీసీ రోడ్డు, డ్రెయిన్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. 23వ డివిజన్ ప్రజలకు ఆహ్లాదకరమైన పార్కు గ్రంథాలయం, గ్రంథాలయంలో పోటీ పరీక్షలు చెందిన పుస్తకాలతో పాటు అన్ని రకాల పరిజ్ఞానానికి చెందిన పుస్తకాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు రాని వారి జాబితాను నోటీసు బోర్డులో ప్రదర్శింప జేయాలని, ఎంతమంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇండ్లు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో షేక్ లాల, ఇలియాజ్ పాషా, మహమ్మద్ అలీ, ఝాన్సీ రాణి, మునాఫ్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.**

**గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.**



సంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉండి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.గ్రామసభ తెలంగాణ గీతంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యానికి



ప్రాధాన్యతనిస్తూ ప్రతి గ్రామంలో మహిళలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 30 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని 28 స్వయం సహాయక సంఘాలకు రూ.3.50 కోట్ల రుణాలు అందించగా, రూ.2.50 లక్షల వడ్డీ సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, భీమా పథకాలు, రైతు భరోసా, రైతు భీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు.అల్మాయిపేట గ్రామంలోని సర్వే నం. 513లో కొత్త కాలనీ ఏర్పాటు కు ముందుకు వస్తే రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, నీటి ట్యాంక్, విద్యుత్ సౌకర్యాలు, ఇళ్ల నిర్మాణం వంటి అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ హామీ ఇచ్చారు.గ్రామ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ, హైవే నుండి అల్మాయిపేటకొన్యాల వరకు బీటీ రహదారి, అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలకు మంజూరు చేస్తామని తెలిపారు.మంజూరైన 7 ఇందిరమ్మ ఇళ్లలో 4 మాత్రమే నిర్మించబడిన నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వ్యక్తిగతంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారికి కొత్తగా ఇళ్ల మంజూరు కూడా చేస్తామని తెలిపారు.ప్రాంతంలో ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని కోరారు. ఆందోల్ నియోజకవర్గంలో త్వరలో ఫార్మసీ కళాశాల స్థాపన జరుగుతుందని, సంగుపేట గుట్ట వద్ద రెండు మూడు పరిశ్రమలు రానున్నట్లు వెల్లడించారు.పేదలకు చెందిన సుమారు 40 ఎకరాల అసైన్డ్ భూమి తప్పుగా రిజిస్ట్రేషన్ అయిన విషయంపై ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేసి, రిజిస్ట్రేషన్ రద్దు చేసి భూములను అసలు లబ్ధిదారులకు తిరిగి ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన పథకాలు అర్హులందరికీ చేరేలా చూడాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే రెండు నెలల్లో 10 శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని కోరారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద రూ.800 కోట్లను అందజేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని, నాలుగు లక్షల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు 50 వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.కొత్తగా పిల్లలకు పోషకాహారంతో కూడిన రాగి జావాతో బ్రేక్‌ఫాస్ట్ పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ముగ్గురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహ నిర్మాణాలకు మంత్రి, కలెక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సర్పంచ్, ఉప సర్పంచ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి :రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 316వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి ఆశయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు . వారు తెలంగాణ ప్రాంతంలో అందించిన స్ఫూర్తి , త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించే విధంగా వారు నిర్మించిన కోటలను పర్యాటకంగా, పురావస్తు కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు జిల్లా కలెక్టర్ మాధురి, అదన జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

ప్రభుత్వ విద్యకు ప్రోత్సాహం కానుగుల రవి ముదిరాజ్ సేవ

చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి గ్రామంలో చైతన్యం




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం దత్తాయపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకుడు, యువజన సంఘం అధ్యక్షుడు కానుగుల రవి కుమార్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, స్వంత ఖర్చులతో చిన్నారులకు ప్లేట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ నుంచే విద్యార్థి దశ ప్రారంభమవుతుందని, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది ఇక్కడే వేయబడుతుందని తెలిపారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం, శుభ్రత అలవాట్లు అలవర్చడం ఎంతో ముఖ్యమని అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకంటే ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో చైతన్యం తీసుకువచ్చి, పిల్లల విద్యాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, స్వాతి రెడ్డి, గ్రామస్తులు సురేందర్ రెడ్డి, యాదయ్య, నీలమ్మ, సుజాత, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు..

సదాశివపేట హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ..

హనుమాన్ శోభాయాత్ర మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.



సంగారెడ్డి జిల్లాఏప్రిల్-02 నేటి శుభోదయ ప్రతినిధి: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సదాశివపేటలోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం సదాశివపేట పట్టణంలో నిర్వహించే హనుమాన్ జయంతి శోభాయాత్ర మార్గాలలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర నిర్వాహకులు ప్రజలు ఇబ్బందిపడే విధంగా అధిక శబ్దాలతో డీజేలను వినియోగించకూడదని సూచించారు. ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతిఒక్కరూ శాంతియుతంగా, సహనంతో ప్రవర్తించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్టులను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లు ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి సదాశివపేట ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్ తదితరులు ఉన్నారు.




## నిస్వార్థ సేవ, ధైర్యానికి ప్రేరణ హనుమంతుడి సందేశం

ఆంజనేయస్వామి ఆలయంలో విశాల దంపతుల సేవా కార్యక్రమం



కేశంపేట, నేటి శుభోదయ:హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని 15వ వార్డు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి దంపతులు పాల్గొని ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ.. హనుమంతుడు అచంచలమైన భక్తి, అపారమైన శక్తి, అజేయమైన ధైర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హనుమంతుడిని ఆదర్శంగా తీసుకుని ధైర్యసాహసాలతో, నిస్వార్థ సేవాభావంతో జీవించాలని సూచించారు. అలాగే మనిషిలోని భయాలను జయించి సత్యం, ధర్మమార్గంలో ముందుకు సాగేందుకు హనుమంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భర్త సాదిక్, సీనియర్ నాయకులు జమ్రుద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అతిధి అధ్యాపకుల సర్వీసులు కొనసాగించాలి




మంథని, ఏప్రిల్ -02, నేటిశుభోదయ :వచ్చే విద్యా సంవత్సరానికి (2026-27) ఇప్పుడున్న అతిధి అధ్యాపకుల సర్వీస్ నే కొనసాగిస్తూ ,12 నెలల జీతాన్ని నెలకు 50,000 రూపాయలతో ఇచ్చేలా చూడాలని అతిథి ఆధ్యాపకులందరూ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిషయ్య కు వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అతిధి అధ్యాపక సంఘం అధ్యక్షుడు ఉడుత ముకుందం , కళాశాల అతిధి అధ్యాపకులు అమర్నాథ్, ఫర్జానా, మానస, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్ లు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ నేరగాళ్లు పన్నిన వల..

# అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదు

ఏ పోలీసు అధికారి నేరుగా వీడియో కాల్స్ చేయరు..

వీడియో కాల్స్ చేసి, పోలీసులం అంటే నమ్మకండి..

సంగారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన : సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి.




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి: సంగారెడ్డి ఎంఆర్ఓ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్, మరియు రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు కు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల పన్నిన వలలో పడవద్దన్నారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. తప్పుడు మార్గంలో డబ్బులు సంపాదించడానికి నేరస్తులు ఎంచుకున్న మార్గం సైబర్ నేరాలు, అమాయక ప్రజలే సైబర్ నేరగాళ్ల టార్గెట్ చేస్తూ, తక్కువ డబ్బులు ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువడబ్బులు వస్తాయని మొదట నమ్మిక కలిగించి, తరువాత ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. తెలియని ఫోన్ నెంబర్ ల నుండి వీడియొ కాల్స్ చేస్తూ.. పోలీసు అధికారులం అని మీరు క్రైమ్ లో ఇన్వాల్వ్ అయ్యారని, లేదంటే మీ అకౌంటు బ్లాక్ చేస్తామని బెదిరిస్తూ.. ఓటీపీ, పాస్వర్డ్ చెప్పాలని ఓటీడీకి గురి చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆర్.టి.ఎ. చలాన స్కామ్స్.. మీ వాహనంపై ఆర్.టి.ఎ. ఈ -చలాన ఉందని, దానిని క్లియర్ చేయడానికి ఏపీకే ఓపెన్ ఫైల్ చేయాలని సూచిస్తారాని, ఏపీకే ఫైల్ ఓపెన్ చేసిన వెంటనే మన ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం సైబర్ మోసాగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుందని, తద్వారా ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని అన్నారు. ఫేక్ ప్రొఫైల్ ఫేక్ స్కామ్స్.. ఫేక్ ప్రొఫైల్ తో పోలీసు అధికారులం అని, కస్టమ్స్ అధికారులం అని గుర్తు తెలియని ఫోన్ నెంబర్ల నుండి, కాల్స్, వీడియో కాల్స్ వస్తే నమ్మరాదని, ఏ పోలీసు అధికారి ఎంక్వైరీ పేరుతో నేరుగా వాట్స్ ఆప్ వీడియో కాల్స్ చేయరాని, డిజిటల్ అరెస్ట్ అని కాల్స్ వస్తే నమ్మరాదని అన్నారు. అనుమానిత ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ వస్తే సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు రిపోర్ట్ చేయాలని సూచించారు. కస్టమర్ సర్వీస్ స్కామ్స్ (ఆన్లైన్ బుకింగ్స్).. ఆన్లైన్ షాపింగ్ లో భాగంగా వివిధ రకాల సైట్లలో కస్టమర్ కేర్ నెంబర్ల కోసం సర్చ్ చేసిన వెంటనే సైబర్ మోసగాళ్ళు గుర్తించి, తప్పుడు ఫోన్ నెంబర్ల నుండి కాల్స్ చేసి ఆన్లైన్ లో ఎంక్వయిరీ చేశారని మోసగించి సైబర్ నేరాలకు పాల్పడతారని, అమాయక ప్రజల బాలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా.. వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆనంద్ కుమార్, చంద్ర ప్రభాకార్, విజయరావు సైబర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కోళ్లపడకల్‌లో ఇంద్రమ్మ ఇళ్ల పండుగ

## పడకంటి గణేష్ గృహప్రవేశానికి గ్రామ పెద్దల హాజరు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలోని కోళ్లపడకల్,గురువారం:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో కోళ్లపడకల్ గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గ్రామానికి చెందిన అనేకమంది లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పడకంటి యాదయ్య కుమారుడు పడకంటి గణేష్ తనకు మంజూరైన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పడకంటి గణేష్ మాట్లాడుతూ తన కుటుంబానికి ఇల్లు కల సాకారం చేసిన ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన సర్పంచ్ చేపంగి ప్రవీణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ లక్ష్మి,ఉపసర్పంచ్ ఆవుల మల్లేష్,వార్డు సభ్యులు,ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఇతర రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ సమస్యలపై గ్రామ సభలో చర్చ

దశలవారీగా గ్రామ సమస్యలు పరిష్కరిస్తాం సర్పంచ్ లక్ష్మణ్




నారాయణఖేడ్ ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంనాగల్ గిద్ద మండలము ఏజ్ కి గ్రామానికి చెందిన సర్పంచ్ లక్ష్మణ్ అధ్యక్షతన గ్రామసభ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య విద్యుత్తు లైట్లు మురికి కాలువల నిర్మాణము సిసి రోడ్ల నిర్మాణం ఎక్కడైనా వార్డులో సీసీ రోడ్ల సమస్య ఉంటే దశలవారీగా నిర్మిస్తామని సర్పంచ్ పేర్కొన్నారు వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారాన్ని కృషి చేశామని పేర్కొన్నారు మురికి కాలువల సమస్య ఎక్కడైనా వార్డులు ఉంటే గ్రామసభలు తీర్మానించి నిర్మించుటకు కృషి చేస్తామని తెలిపారు గ్రామంలో అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను స్వీకరించి వార్డ్ మెంబర్లు ఉపసర్పంచ్ గ్రామస్తుల సహకారంతో గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుటకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ లక్ష్మణ్ పేర్కొన్నారు గ్రామస్తులు అందరి సహకారంతోనే సర్పంచ్ గా నాకు గెలిపించి ప్రజా సేవ చేసి భాగ్యం కల్పించాలని ఆయన తెలిపారు అందుకోసం గ్రామస్తులందరూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఆయన మరోసారి పేర్కొన్నారు గ్రామసభ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజకుమార్ పటేల్ రమేష్ పటేల్ దోండి బరావు మోహన్ ఈశ్వర్ స్పెషల్ ఆఫీసర్ విట్టల్ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ పలువురు గ్రామసభలో పాల్గొన్నారు

## పోతరవేని క్రాంతి ని సన్మానించిన మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి ముదిరాజ్



మంథని, ఏప్రిల్ -02, నేటిశుభోదయ :మంథని మున్సిపల్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ బోయిన్ పేట్ 6వార్డ్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద భరీలో నిలిచి భారీ మెజారిటీ తో గెలుపొందిన పోతరవేని శ్రీలతక్రాంతి ముదిరాజ్ ను గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి రోజున నారాయణఖేడ్ లో మద్యం అమ్మకాలు నిలిపివేయాలి

- అంబేద్కర్ సంఘం బాధ్యులు కలెక్టర్కు విజ్ఞప్తి



నారాయణఖేడ్ ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మద్యం షాపులు అమ్మకాలను ఏప్రిల్ 15.వ తేదీ నాడు అంబేద్కర్ జయంతి రోజున ఉదయం నుండి సాయంత్రం 6:00 గంటల వరకు నిలిపివేయాలని అంబేద్కర్ సంఘం నారాయణఖేడ్ నియోజకవర్గం బాధ్యులు గురువారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ వినతిపత్రం అందించి అందులో విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ జయంతి రోజున మద్యం అమ్మకాలను నిలిపివేసి అంబేద్కర్ ఆశయాలకు నడుచుకోవాలని అందులో విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ సంఘం సభ్యులు ఇచ్చిన విజ్ఞప్తి పత్రాన్ని జిల్లా కలెక్టర్కు పంపిస్తానని సబ్ కలెక్టర్ ఉమా హారతి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం బాధ్యులు అనుముల తుకారాం,బి తుకారం, బి మనోహర్,బి రాజు బి యాదయ్య కాశయ్య తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

: మంత్రి కొండా సురేఖ



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 03 నేటి శుభోదయ:నగరంలోని డివిజన్ సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలి అని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు అమలు చేస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి, డివిజన్లోని అందరూ స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నట్టు మంత్రి సురేఖ పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ దేశాయిపేటలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన డివిజన్ సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ విచ్చేసి, జిల్లా కలెక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి తో కలసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ప్రజల వద్దకే పాలన అందించడమే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ను నిర్వహిస్తుందని మంత్రి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థానిక కార్పొరేటర్ కవిత రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, వార్డు అధికారులు, రెవెన్యూ అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ సర్కిల్ పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర



రాజేంద్రనగర్,ఏప్రిల్02(నేటి శుభోదయ):హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించుకొని భారీ ఎత్తున యువతులతో యువకులతో రాజేందర్ లోని అన్ని బస్తీలలో శోభయాత్ర నిర్వహించడం జరిగింది వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి మాణిక్యమ్మ కాలనీ,అంబేద్కర్ కాలనీ,శాంతినగర్ హనుమాన్ నగర్,జగ్జీవన్ రామ్ నగర్ కాలనీ నుండి అంబేద్కర్ చౌరస్తా వద్ద హనుమాన్ ఫ్లెక్సీ కి పూలదండలు వేసి బుద్వేల్ నుండి ఉప్పరపల్లి మీదుగా అత్తాపూర్లోని అనంత పద్మనాభ స్వామి కళా హనుమాన్ వరకు శుభరాత్రి నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జ్ శ్రీధర్,వేముల రామకృష్ణ,జి బాబురావు,వి మల్లేష్,గుడిసె యాదయ్య,బాలరాజు ముదిరాజు,పి రవీందర్,వై హరగోపాల్,కిరణ్,ఎన్ పెంటయ్య,జస్వంత్,ధీరజ్ యాదవ్,జ్ఞానేశ్వర్,వై అభినవ్,భాను,కృష్ణ,వెటర్నరీ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమీర్‌పేట్ గ్రామంలో ఘనంగా గ్రామసభ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

:ముఖ్య అతిథిగా చల్లా నరసింహ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు జరిగిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రజల్లోకి తెచ్చిన భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సందర్భంగా ఇందులో భాగంగా మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామం లో గ్రామసభ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,గ్రామ సర్పంచ్ పోతుల మల్లమ్మ-నర్సింగ్,ఉపసర్పంచ్ చేగూరి చంద్రకళ,గ్రామ పాలకవర్గం వార్డ్ సభ్యులు,స్వర్ణ కుమారి,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.ఈరోజు మహేశ్వరం మండలం పరిధిలో ఉన్న అమీర్‌పేట్ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులుకు,(కృష్ణ మేస్త్రిబివోడ్డే చంద్రయ్య) గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి.ఈ కార్యక్రమం లో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవుల యాదయ్య ,అమీర్‌పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి,అమీర్‌పేట్ గ్రామ సర్పంచ్ పోతుల మాల్లమ్మ, గ్రామ ఉప సర్పంచ్ చేగురి చంద్రకళ,గ్రామ వార్డు మెంబర్ సభ్యులు దప్పు జనార్ధన్,మహమ్మద్ రజియా బేగం షఫీ,మంచినీళ్ల శ్రీనివాస్,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు శ్రేణులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొన్నారు.

## ధర్మారం మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షుడిగా సంగ రంజిత్ యాదవ్

. సన్మానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పెద్దపల్లి, ఏప్రిల్-02, నేటి శుభోదయ: పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా బొట్లవనపర్తి గ్రామ సర్పంచ్ సంగా రంజిత్ కుమార్ యాదవ్ ను ధర్మారం మండల సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంగ రంజిత్ కుమార్ యాదవ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కమిటీకి గౌరవాధ్యక్షులుగా కొడారి మంగతో పాటు మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.వైస్ ప్రెసిడెంట్ గా బంగిటపు కొమురయ్య,జనరల్ సెక్రటరీగా వీరపాల్ మైదారం,సెక్రటరీ గా ఇరుగురల్ల మహేష్,ట్రెజరర్ గా డి. రాజు,కార్యవర్గ సభ్యులుగా నందాల మల్లేష్,భుక్యా సంగీత,సున్నం రాజయ్య,కూసా శ్రీ వాణి,మండ శ్రీనివాస్,కల్వ సుగుణ ఎన్నికయ్యారు. తన పై నమ్మకంతో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా నియమించిన సర్పంచ్ లకు మంత్రి లక్ష్మణ్ కుమార్ కు రంజిత్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**గూడూర్ గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**

**ముఖ్య అతిథిగా కొత్తూరు సిఐ నరసయ్య**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 02: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమం లో భాగంగా కొత్తూరు మండల పరిధిలోని గూడూరు గ్రామం లో ఏర్పాటు చేసిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొని ప్రజా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించి గ్రామ సమస్యల గురించి ప్రజలతో చర్చించిన స్వీకరించిన గూడూరు గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం పెంపు.. ప్రభుత్వ పథకాలపై చర్చ..లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ..గ్రామ అభివృద్ధి అవసరాల గుర్తింపు.. గ్రామ సమస్యల గుర్తింపు మరియు పరిష్కారాల కోసం చర్చ...పథకాల అమలు లో పారదర్శకత పెంపు కోసం ప్రజల మధ్య చర్చించడం జరిగింది అని అన్నారు సభలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకుని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, పారిశుధ్యం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామ సభలో సభలో ప్రజలు ముఖ్యంగా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వంటి సమస్యలపై గ్రామ సభలో ప్రశ్నలు అడిగి అధికారుల నుంచి సమాధానాలు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ మోహిన్ , కొత్తూరు సిఐ నరసయ్య ,గ్రామ పంచాయతీ కార్యదర్శి దీపిక, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ ప్రైమరీ



స్కూల్ , హెచ్ఎం డాన్ ఆర్ నాడు ఉపాధ్యాయులు మధు గౌడ్ పల్లె దావకాన మేడం సరిత విద్యుత్ లైన్మెన్ శ్రీను ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం గూడూరు మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్ వార్డ్ మెంబర్ శివాచారి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గట్టు లక్ష్మీ చంద్రయ్య మైలారం శ్రీదేవి దయానంద్ మీసాల సప్న సదానందం మోడీ వినోద దర్శన్ మైలారం దేవేందర్ ,గ్రామ పెద్దలూ పెంట్లి మడుగు విట్టలయ్య గౌడ్ మైలారం నర్సింగ్ రావు మొగులపల్లి మధుసూదన్ రెడ్డి మల్లేష్ ముదిరాజ్,, కారోబార్ మీసాల రాజు కుమ్మరి యాదయ్య మహిళ సంఘం అధ్యక్షురాలు గట్టు అనురాధ , వి ఎ వో , వడ్ల సరిత అంగన్ వాడి టీచర్స్ రజిని సుజాత అయాలు, ఆశ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ యువజన సంఘాల నేతలు, మహిళలు, సంఘాలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పడమటి తండాలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

## గ్రామసభలో ప్రజా పాలనపై చర్చలు



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఏప్రిల్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నూతన భవన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారు.కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపీఎస్ఓ విజయలక్ష్మి, గ్రామ వార్డు సభ్యులు జ్యోతి రమేష్,సేవ్యా నాయక్,శ్రీను నాయక్,బాబూలాల్ నాయక్ మరియు పడమటి తండా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.అదే కార్యక్రమంలో భాగంగా గ్రామసభ సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.గ్రామసభలో సర్పంచ్ వినోద్ రాథోడ్, ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు శ్రీను నాయక్, సాజీ బాయి, సేవ్యా నాయక్, రాజేష్ నాయక్, బుజ్జి బాయి, జ్యోతి బాయి, మమత బాయి మరియు ఎంపీఎస్ఓ విజయలక్ష్మి పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సదాశివపేట పట్టణంలో పలు వార్డులలో జరిగిన ప్రజా ప్రగతి పాలన



సదాశివపేట ఏప్రిల్ 2 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పట్టణంలో ఈరోజు ప్రజా ప్రగతి పాలనపలు వార్డు లలో జరిగింది కార్యక్రమంలో చైర్పస్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ చిరు రేణుక, మునిసిపల్ కమీషనర్ శివాజీ, మరియూ వార్డు ప్రజలు పాల్గొని వార్డులో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు మరియూ 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్, కౌన్సిలర్ నాగరాజు మాజీ మునిసిపల్ చైర్మన్ మునిపల్లి సత్యనారాయణ కుడా పాల్గొన్నారు.

## నార్సింగి పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**పటాన్చెరు కాంగ్రెస్ కంటెస్టెడ్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ను అక్కడి పోలీసులు హౌస్ అరెస్టు చేసి నార్సింగి స్టేషన్ కు తరలింపునకు ఉద్రిక్తత.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 2(నేటి శుభోదయ):నార్సింగి పోలీస్ స్టేషన్ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.పటాన్చెరు కాంగ్రెస్ కంటెస్టెడ్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ను అక్కడి పోలీసులు హౌస్ అరెస్టు చేసి నార్సింగి పిఎస్ కు తీసుకొచ్చారు.దీంతో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలిరావడంతో ఉద్రిక్తత,ఆందోళన చోటుచేసుకుంది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.పటాన్ చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి భూకబ్జాలకు పాల్పడుతున్నాడంటూ రెండురోజులుగా కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు.దానిపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్పందించారు.అవన్నీ ఫేక్ మాటలని,ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయవద్దని సూచించారు.ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం 11గంటలకు బీరంగూడ గుట్ట భ్రమరాంబిక మల్లికార్జున టెంపుల్ వద్దకు తడి బట్టలతో తాను వస్తానని,ఎమ్మెల్యే ఎలాంటి అవినీతికి పాల్పడకపోతే ఆయన కూడా రావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాటా శ్రీనివాస్ గౌడ్ సవాల్ విసిరారు.దీంతో శ్రీనివాస్ గౌడ్ ను ఉదయం హౌస్ అరెస్టు చేసిన అక్కడి పోలీసులు నార్సింగి పోలీస్ స్టేషన్కు ఆయనను తీసుకొచ్చారు.దీంతో పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలి వచ్చారు.పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నాకు దిగారు.తమ నేతను విడుదల చేయాలని భారీగా నినాదాలు చేశారు.దీంతో నార్సింగి పోలీసులు కొద్దిసేపటి క్రితం కాటా శ్రీనివాస్ గౌడ్ ను విడుదల చేశారు.దీంతో నేతలు ఆందోళన విరమించి అక్కడ నుంచి వెళ్లిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## కాంగ్రెస్ పాలనలో సొంతింటి కల నెరవేరింది

**-వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూరు మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామానికి చెందిన బానోత్ త్రివేణి, నాగ దంపతుల కు చెందిన ఇందిరమ్మ ఇళ్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ పాలనలో సొంతింటి కలను సాకారం అయిందని , ప్రతి లబ్ధి దారుడు ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు. అర్హుడైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల ను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామీణ ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని, ఈ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందిస్తుందని, పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజల సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వానికి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తో తమకు గౌరవం పెరిగిందని



ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల తాహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఇన్చార్జి ఎంపీడీవో టీ. కృష్ణ, ఎస్సై సంధ్య, ఎంపీ ఓ జి వి ఎస్ నారాయణ ,ఏవో నరసింహారావు, విద్యుత్ శాఖ ఏఈ ఉమాకాంత్, పంచాయతీ కార్యదర్శి నాగమణి ,మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మేడ ధర్మారావు, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, రేపల్లె వాడ సర్పంచ్ సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాలోత్ నరసింహారావు, నన్నే ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి,శక్తి,ధైర్యానికి ప్రతీక హనుమంతుడు

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**షాద్ నగర్ పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 02 : హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని వివేకానంద కాలనీ, శ్రీనివాస కాలనీ మరియు పరిగి రోడ్డులోని గల హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడని,నమ్మకం బలం,ధైర్యానికి ప్రతీకని ఈ పండుగ మనకు భక్తి,వినయం,సేవాభావం నేర్పుతుందని,మనందరం కలిపి జరుపుకునే గొప్ప హిందూ పండుగని అన్నారు.ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్,పిల్లి శారద శేఖర్, మహదేవ్పూర్ సర్పంచ్ అనుషారవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య,వెంకట్రాంరెడ్డి,ఆకుల ప్రదీప్,నాయకులు అల్లాడ శేఖర్,శివ చారి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి తక్షణ వైద్య సహాయం అందించడమే ఈఎంటి ప్రధాన లక్ష్యం

**-- ఈఎంటి మెడికల్ టెక్నీషియన్ సభ్యులు**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 02 నేటి శుభోదయ:“108లో అత్యవసర సేవలు అందించి ఈఎంటిలో చేసే పని చాలా రిస్క్ తో కూడుకున్నది ఎప్పుడు ఏ సమయమైనా ప్రజలకు సేవలు అందించడమే మా విధి. ఎండాకాలంలో వడదెబ్బ కారణంగా వచ్చే ఎమర్జెన్సీ లను ప్రథమ చికిత్స అందించడానికి ఓఆర్ఎస్ లో అందుబాటులో ఉంటున్నాయి. ఈఎంటి లది సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుదని ఈఎంఈ సభ్యులు తెలిపారు. వరంగల్ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో గురువారం ఈఎంటి దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి తక్షణమే వైద్య సహాయం అందిస్తూ ప్రాణాలు నిలబెడుతున్న 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వారే అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. తమ వృత్తికి ప్రత్యేక గుర్తింపుగా ఒక రోజు ఉండటం గర్వకారణం అని వారు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈఎంటి కాలంలో తాము కాపాడిన ప్రాణాలు సాధించిన విజయాన్ని వేడుకలు గుర్తు చేసుకున్నారు.

## ఏపీఎస్ ఇబి రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే రూల్స్ ఆర్టిజన్ స్టాండింగ్ ఆర్డర్ కాకుండా రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే సర్విస్ రూల్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకోండి

**నాలా నగర్ ఎస్ ఈ కార్యాలయం ఎదుట ఆర్టిజన్ జేఏసీ కార్మికుల నిరసన,వంటావార్పు:ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ కే రాజు.**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 2(నేటి శుభోదయ):గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో గొడ్డు చాకిరి చేస్తున్న విద్యుత్ శాఖ నుంచి ప్రభుత్వం నుంచి ఎలాంటి భద్రత లేకుండా పోయిందని రాజేంద్రనగర్ సర్కిల్ ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ కే రాజు తెలిపారు.గురువారం ఏపీఎస్ ఇబి రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే రూల్స్ ఆర్టిజన్ స్టాండింగ్ ఆర్డర్ కాకుండా రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే సర్విస్ రూల్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ నాలనగర్ ఎస్ ఈ కార్యాలయంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఈ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆర్టిజన్ కార్మికులు ఆందోళన చేపట్టడం జరిగిందని రాజేంద్ర నగర్ సర్కిల్ ఆర్టిజన్ జేఏసీ చైర్మన్ కె రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..న్యాయమైన,క్రమబద్ధమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతోపాటు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.ఆర్టిజన్ జేఏసీ కార్మికులతో గొడ్డు చాకిరి చేయించుకోవడానికి వస్తున్న చేతులు మాకు న్యాయమైన డిమాండ్లు వర్తింప చేయడానికి ఎందుకు రావని ఆయన ఎద్దేవా చేశారు.విద్యుత్ రెగ్యులర్ ఉద్యోగులకు వర్తించే రూల్స్ ప్రకారం ఆర్టిజన్ కార్మికులకు అందే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం చేయాలని కోరారు.లేనిచో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ అంతరాయాన్ని సృష్టించడానికి వెనుకాడబోమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు తలుచుకుంటే ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి పది నిమిషాల్లో పని అయిపోతుంది.కానీ సంవత్సరాల తరబడి మాతో వెట్టి చాకిరి చేయించుకోవడానికి అలవటు పడిపోయి,మా సమస్యలను పక్కన పడేయడం సమంజసం కాదని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి మాకు న్యాయం



చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ ఆర్టిజన్ జేఏసీ నాయకులు ఎ.స్వామి,ఉదయ్ కుమార్,సాజిద్,సీతారాం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విజయవంతంగా గ్రామ, వార్డు సభల నిర్వహణ

**: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**జిల్లాలో 571 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహణ**

**ప్రభుత్వం నిర్దేశించిన అజెండా అంశాలు అమలు**

**ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించిన గ్రామ సభలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లా వ్యాప్తంగా 571 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు, 177 మునిసిపల్ వార్డుల్లో వార్డ్ సభలు విజయవంతంగా నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 571 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించగా, పట్టణ ప్రాంతాల్లో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో 60, వైరా మున్సిపాలిటీలో 20, కల్లూరులో 20, మధిరలో 22, సత్తుపల్లిలో 23, ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డుల్లో సభలు సజావుగా నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సభలను రాష్ట్ర గీతంతో ప్రారంభించి, రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో సందేశం ప్రదర్శన, వివిధ శాఖల పురోగతి వివరాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. అలాగే, ప్రభుత్వ పథకాల క్రింద లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించడం, వారి అభిప్రాయాలను స్వీకరించడం, ప్రజా ప్రతినిధుల సందేశాలు వినిపించడం వంటి అన్ని అజెండా అంశాలను క్రమబద్ధంగా అమలు చేసినట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 5,201 మంది ప్రజా ప్రతినిధులు, 4,585 మంది అధికారులు, 62,943 మంది ఇతరులు పాల్గొనగా, మొత్తం 72,814 మంది సభలకు హాజరైనట్లు తెలిపారు. సత్తుపల్లి నియోజక వర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్తుపల్లి మున్సిపాలిటీ 2వ, 3వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్



రాయల నాగేశ్వరరావు ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామ పంచాయతీ లో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామ, వార్డు సభలు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో పారదర్శకంగా నిర్వహించబడినట్లు, ప్రజల నుండి మంచి స్పందన లభించిందని, గ్రామస్థుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా ఈ సభలు సమర్థ వేదికగా నిలుస్తాయని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.